నమస్తే తెలంగాణ యాదాద్రి భువనగిరి

వాతావరణం
గరిష్ఠం 28°
కనిష్ఠం 14°

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntyadadri.com పేజీలు : 16



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

గర్భ సంచిని కాపాడుదాం..

సమాజాన్ని బలపరుద్దాం

- గర్భసంచిని అనవసరంగా తొలగించడం సరికాదు
- ఆరోగ్య సమస్యలపై మహిళలకు అవగాహన కల్పించాలి
- గ్రామాల్లో వైద్యులు హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు నిర్వహించాలి
- సాధారణ ప్రసవాలనే ప్రోత్సహించాలి
- కలెక్టర్ అనితారామచంద్రన్

15



సమావేశంలో మాట్లాడుతున్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

- జిల్లాలో ముమ్మరంగా అవగాహన సదస్సులు
- భువనగిరి నియోజకవర్గ రైతులకు పెంచికలపహాడ్‌లో శిక్షణ
- పరంపరాగత్ కృషి వికాస్ యోజన కింద కిట్‌ల పంపిణీ
- ఇప్పటికే ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసిన వ్యవసాయాధికారులు
- 50 ఎకరాలకు ఓ క్లస్టర్ ఏర్పాటు
- ఒక్కో క్లస్టర్‌కు మూడు విడుతల్లో రూ.14.95లక్షలు

సేంద్రియ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తున్నాయి. రసాయన ఎరువులతో భూములు నిస్సారంగా మారడం.. పర్యావరణం విషతుల్యం అవుతుండటంతో దీనికి చెక్ పెట్టే పనిలో పడ్డాయి. పరంపరాగత్ కృషి వికాస యోజన కింద (పీకేవీవై) సేంద్రియ పంటల సాగు చేపట్టాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా జిల్లాలో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసిన వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. 50 ఎకరాలను ఒక క్లస్టర్‌గా పరిగణిస్తూ మొత్తం మూడు సంవత్సరాల్లో సేంద్రియ సాగు చేసే రైతులకు రూ.14.95 లక్షలు ఇచ్చేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. మరోవైపు గురువారం భువనగిరి మండలం పెంచికల్‌పహాడ్‌లో రైతులకు సేంద్రియ ఎరువులు తయారు చేసే విధానాన్ని వివరించారు. ఆర్గానిక్ నిపుణుడు నాగరాజు రైతులకు అవగాహన కల్పించారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి హరినాథ్ బాబు పరంపరాగత్ కృషి వికాస్ యోజన కిట్‌లను రైతులకు అందజేశారు.

వివరాలు 15లో...

- యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ



కేంద్రమంత్రి సురేష్‌ప్రభుకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ బూర నర్సయ్యగౌడ్

పరిశ్రమల ఏర్పాటుకు

కేంద్రం చేయూతనివ్వాలి

దాతరుపల్లిలో ప్లాస్టిక్ పరిశ్రమల క్లస్టర్ ఏర్పాటుకు అనుమతివ్వాలి

ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ పనులు వెంటనే ప్రారంభించాలి

భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్

కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి సురేష్‌ప్రభుకు వినతి

13

స్వచ్ఛ పట్టణాలు

ఉమ్మడి జిల్లాలోని పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహిత గుర్తింపు సాధించాయి. గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్ ఓడీఎఫ్‌గా ప్రకటించిన కేంద్రప్రభుత్వం.. తాజాగా కోదాడ, భువనగిరి, మిర్యాలగూడ, నల్లగొండను సైతం పరిగణించింది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా అర్హులంతా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు అవసరమైన మేరకు పబ్లిక్ టాయిలెట్లను నిర్మించడం, వాటిని స్వచ్ఛందంగా పర్యవేక్షిస్తున్న ఫలితంగా ఈ గౌరవం దక్కింది. దేవరకొండలోనూ ఇప్పటికే అర్హులందరికీ మరుగుదొడ్లు నిర్మించగా.. కేంద్ర ప్రభుత్వ పరిశీలన పూర్తి కావాల్సి ఉంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పరిధిలోని క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ) ప్రకటించిన ఓడీఎఫ్ హోదాతో.. పురపాలికలన్నీ ఇప్పుడు స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మెరుగైన స్థానం సంపాదించడం పైనే దృష్టి కేంద్రీకరించాయి.

– నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ

- నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికి ఓడీఎఫ్ గుర్తింపు
- స్వచ్ఛ భారత్ మిషన్‌లో నూరు శాతం మరుగుదొడ్లు పూర్తి
- ప్రతి పట్టణంలో అవసరం మేరకు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం
- గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్‌కు ఓడీఎఫ్ హోదా
- ఉమ్మడి జిల్లా పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహితాలే

వివరాలు 13లో...



పాముకాటుతో బాలిక మృతి


నవ్య (ఫైల్)

అడ్డగూడూరు: పాముకాటుతో బాలిక మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జోగు మల్లయ్య-సైదమ్మ దంపతులకు కూతురు నవ్య(15), కుమారుడు ఉన్నారు. నవ్య సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. గురువారం ఉదయం ఇంటివద్ద పనిచేస్తుండగా పాము కరవడంతో కుప్పకూలింది. తల్లిదండ్రులు గమనించి అడ్డగూడూరులోని ప్రైవేట్ దవాఖానకు అక్కడి నుంచి తిరుమలగిరిలోని దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో భువనగిరిలో ప్రభుత్వ దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించింది. సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు మృతదేహాన్ని సందర్శించి కన్నీటి పర్యంతమయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్ బాలిక మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట


నవ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మహేందర్‌నాథ్

రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మేఘారెడ్డి, ఎంపీటీసీ జనార్ధన్ రెడ్డి, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రణధీర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ సూర్యాపేట జిల్లా జిల్లా కోఆర్డినేటర్ శోభన్‌బాబు, టీఆర్ఎస్వీ మోత్కూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్ తదితరులు ఉన్నారు.

బ్యాంకు నుంచి మాట్లాడుతున్నానంటూ..!


రామచందర్

మోత్కూరు: బ్యాంకు నుంచి మాట్లాడుతున్నా.. ఏటీఎం నెంబర్‌ను సరి చేస్తామని అడిగి ఏటీఎం కార్డు నుంచి రూ.48 వేలు ట్రాన్స్‌ఫర్ చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్వీట్‌హౌస్ నిర్వహిస్తున్న కరావత్ రామచందర్‌కు గురువారం సాయంత్రం 8298919080 నెంబర్ నుంచి ఫోన్ వచ్చింది. బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని.. ఏటీఎం నెంబర్ అప్‌డేట్ చేయాలని అడిగి తెలుసుకుని ఖాతాలో నుంచి రూ. 47,995లు డ్రా చేసుకున్నారు. డబ్బులు డ్రా చేసినట్లు సెల్‌కు మెసేజ్ రావడంతో ఏటీఎంకు వెళ్లి పరిశీలించగా పలుమార్లు ఏటీఎం నుంచి డబ్బు డ్రా చేసినట్లు మినీ స్టేట్‌మెంట్‌లో తెలిసింది.

వీడిన హత్యకేసు మిస్టరీ

చౌటుప్పల్ రూరల్: కట్టుకున్న భర్తను కడతేర్చిన కసాయి భార్య ఉదంతం రాష్ట్రంలో కలకలం సృష్టిస్తున్నది. హత్యలో భాగస్వామి అయిన వ్యక్తి ఆత్మహత్యకు యత్నించడంతో అసలు విషయం బయటపడింది. ఈ నెల 31న చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపరిధిలోని జిల్లెడుచెల్క గ్రామంలో అనుమానస్పద స్థితిలో మరణించిన యువకుడి మృతదేహం లభ్యమైంది. దీనిపై పోలీసులు పరిశోధన ప్రారంభించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని లాలాపేటకు చెందిన నరేశ్ గురువారం గొంతు కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. స్థానిక పోలీసుల విచారణలో పూర్తి వివరాలు వెలుగుచూశాయి... 'మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి నాగరాజు హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో వడ్రంగి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయన భార్య జ్యోతి హైదరాబాద్‌లోని కార్తీక్ అనే యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నది. ఈ విషయం భర్తకు తెలియడం అనేకసార్లు గొడవలు జరిగాయి. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవడానికి ప్రియుడు కార్తీక్‌తో కలిసి హత్య చేయాలని నిశ్చయించుకుంది. గతనెల 31న నరేశ్, యాసిన్‌ల సహకారంతో వారు నాగరాజును హత్యచేసి మృతదేహాన్ని తరలించి చెల్లెడుచెల్కలోని చెట్లపొదల్లో పడేశారు. పోలీసులు గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేయగా విషయం బయటపడింది. పోలీసులు ముగ్గురు నిందితులను ఆదుపులోకి తీసుకొని నరేశ్ కోసం గాలిస్తున్నారు. విషయం తెలుసుకున్న అతడు గురువారం హైదరాబాద్‌లో గొంతుకోసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. ఈ కేసు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు శుక్రవారం మీడియాకు వెల్లడించే అవకాశముంది.

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి


గజల్ శ్రీనివాస్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఐద్వా నాయకులు

భువనగిరి టౌన్: సేవ పేరుతో లైంగిక దాడికి పాల్పడిన గజల్ శ్రీనివాస్‌ను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి బట్టుపల్లి అనూరాధ అన్నారు. పట్టణంలోని బాబూజగ్జీవన్‌రాం చౌరస్తాలో గురువారం గజల్ శ్రీనివాస్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను కఠినంగా అమలు పరిచినప్పుడే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నాగమణి, దండు స్వరూప, సిరిపంగ స్వప్న, దుంప మహేశ్వరీ, లత, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న టీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

భూదాన్‌పోచంపల్లి: టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. కార్యక్రమంలో యువజన విభాగం మండల నాయకులు చింతకింది కిరణ్‌కుమార్, సీత శ్రవన్ కుమార్, కర్నాటి సుమన్, రాము, రాఘవేందర్, ప్రభాకర్, నీవీన్, వీరూ, రాము పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

రామన్నపేట: మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన గట్టు బాలకృష్ణ (18) మేకలు కాస్తుంటాడు. గురువారం మేకలను సమయానికి అడవికి తోలుకెళ్లలేదని తండ్రి మందలించడంతో మనస్తాపానికితో అడవిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు.

కోతుల దాడిలో విద్యార్థులకు గాయాలు

భువనగిరిరూరల్: కోతుల దాడిలో ముగ్గురు విద్యార్థినులకు గాయాలైన సంఘటన మండలంలోని రాయగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఎంసీ చైర్మన్ పాల్యా హనుమంతునాయక్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాల్యా మణిశంత, మేఘన, సీహెచ్ రేఖ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తుండగా కోతులు దాడి చేశాయి. దీంతో ముగ్గురు విద్యార్థినులకు గాయపడగా ప్రథమ చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

బీడు భూమిలో కంచెగడ్డి దగ్ధం

తుర్కపల్లి: ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కంచెగడ్డి దగ్ధమైన సంఘటన గురువారం మండలంలోని వాసాలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని 40 ఎకరాల విస్తీర్ణంలో పెరిగిన కంచె గడ్డికి నిప్పంటుకొని భారీగా మంటలు చెలరేగాయి. గ్రామ సమీపంలోకి మంటలు విస్తరిస్తుండటంతో గ్రామస్తులు ఫైరింజన్‌కు సమాచారమివ్వగా వారు మంటలను ఆర్పివేశారు.

ఫోర్జరీ సంతకాలతో

భూమి పట్టాకు దరఖాస్తు చేసిన వ్యక్తిపై కేసు

బొమ్మలరామారం: ఫోర్జరీ సంతకాలు సృష్టించి భూమిని విక్రయించినట్లు వ్రాసుకున్న వ్యక్తిపై కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 250లోని రెండెకరాల భూమి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎల్లబోయిన ఆంజనేయస్వామి, ఎల్లబోయిన రమేశ్ పేరున 25సంవత్సరాలుగా రిజిస్టరయి ఉంది. పట్టాదారు పాసుబుక్‌లతో పూర్తి హక్కులు కలిగియున్నారు. 20 సంవత్సరాల క్రితం 1997లో ఆ భూమిని తనకు విక్రయించినట్లు ఎల్లబోయిన జంగయ్య అనే వ్యక్తి ఫోర్జరీ సంతకాలతో కాగితాలు సృష్టించాడు. ఇటీవల రెవెన్యూ సదస్సులో క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ కార్యాలయం నుంచి బాధితులకు నోటీసులు అందాయి. దీంతో వారు రెవెన్యూ అధికారులను సంప్రదించగా తమ సంతకాలు ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు తప్పుడు కాగితాలు సృష్టించిన ఎల్లబోయిన జంగయ్యతో పాటు తప్పుడు సాక్షి సంతకం పెట్టిన ఎల్లబోయిన హరిశంకర్, బాలయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

కళాశాల విద్యార్థిని ఆత్మహత్య

సంస్థాన్‌నారాయణపురం: ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చిమిర్యాలలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల సోమయ్య రెండో కూతురు కీర్తి(17) చౌటుప్పల్ చైతన్య కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ప్రతీరోజు కళాశాలకు వెళ్లే కీర్తి గురువారం మాత్రం చదువుకునేది ఉందని చెప్పి ఇంటి దగ్గరే ఉండిపోయింది. తల్లిదండ్రులు పని నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిపోయారు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు ఎంత పిలిచినా తలుపులు తీయకపోవడంతో తలుపులు బద్దలుకొట్టి చూడగా ఉరివేసుకొని కనిపించింది. సమాచారమందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఒక లెటర్‌లో 'అక్క మంచిగా చదువుకో... తమ్ముడు భద్రం' అని మాత్రమే రాసిఉంది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై మల్లేశ్వరి తెలిపారు.


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

ఎమ్మార్పీఎస్‌టీఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ: నాగార్జున సాగర్‌లో ఈ నెల 6,7 తేదీల్లో నిర్వహించే రాజకీయ శిక్షణా తరగతుల వాల్‌పోస్టర్లను ఎమ్మార్పీఎస్‌టీఎస్ మండల అధ్యక్షుడు గంగారం రమేశ్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు రాజకీయంగా ఎదగాలన్నారు. నాగార్జునసాగర్‌లో జరుగుతున్న రాజకీయ శిక్షణా తరగతులకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు భట్టు నవీన్, నాయకులు భట్టు సాయి, మహేశ్, సత్యం, మోహన్, నరేశ్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ మహాసభను విజయవంతం చేయండి

వలిగొండ: నల్లగొండలోని లక్ష్మీగార్డెన్‌లో జనవరి 19, 20, 21 తేదీల్లో జరుగనున్న ఏబీవీపీ 36వ రాష్ట్ర మహా భలను విజయవంతం చేయాలని ఏబీవీపీ పట్టణ కన్వీనర్ బుంగ మహేశ్ విద్యార్థులను కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విజయ్, రాజు, మని, సాయి, అఖిల్, షరీఫ్, శివ, సన్ని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు

భూదాన్‌పోచంపల్లి: టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. కార్యక్రమంలో యువజన విభాగం మండల నాయకులు చింతకింది కిరణ్‌కుమార్, సీత శ్రవన్ కుమార్, కర్నాటి సుమన్, రాము, రాఘవేందర్, ప్రభాకర్, నీవీన్, వీరూ, రాము పాల్గొన్నారు.

నేడు రాముగౌడ్ ప్రథమ వర్ధంతి

భువనగిరిరూరల్ : మండలంలోని నమాత్‌పల్లిలో నిర్వహించే టీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మారగోని రాముగౌడ్ ప్రథమ వర్ధంతి సభకు భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కర్నె ప్రభాకర్‌లతో పాటు కార్పోరేషన్ చైర్మన్‌లు హాజరు కానున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బూరు బీరుమల్లయ్య, చిందం మల్లికార్జున్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే వర్ధంతి సభకు రాముగౌడ్ అభిమానులు, టీఆర్ఎస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సేంద్రియ సాగుపై దృష్టిసారించాలి

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిరూరల్ : రైతులు సేంద్రియ సాగుపై దృష్టిసారించి అధిక దిగుబడులు సాధించుకొని ఆర్థికంగా ఎదగాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పరంపరాత్ కృషి వికాస్‌యోజనలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచికల్‌పహాడ్ గ్రామంలో సేంద్రీయ వ్యవసాయంపై భువనగిరి, బీబీనగర్, వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాలకు చెందిన రైతులకు గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయంంతో రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని, రైతుల్లు సేంద్రియ వ్యవసాయానికి మొగ్గు చూపాలన్నారు. సహజసిద్ధంగా పండించే పంటలకు మార్కెట్‌లో అధిక ప్రాధాన్యత ఉందని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. పురుగుల నియంత్రణకు స్వయంగా తయారు చేసుకున్న ఎరువులను వాడి క్రిమికీటకాలను పారద్రోలాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి, మానవ మనుగడకు , భవిష్యత్ తరాలకు సేంద్రియ వ్యవసాయ ఆవశ్యకతను వివరించాలన్నారు. ఈసందర్భంగా రైతుల సిలువేరు ఎల్లయ్య చేపడుతున్న సేంద్రియ వ్యవసాయాన్ని పరిశీలించి అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం చేయూత నందిస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం అందించే సహకారాలను సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ ధరావత్ పంతులునాయక్, వైస్‌చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి జిల్లా వ్యవసాయాదికారి హరినాథ్‌బాబు, ఏడీఏ భూక్యా దేవ్‌సింగ్, పోచంపల్లి ఎంపీపీ సార సరస్వతి, ఎంపీడీవో బాలకృష్ణ, ఏవో వెంకటేశ్వ రెడ్డి, గ్రామసర్పంచ్ చింతల మంజుల, ఎంపీటీసీ కానూరి నిర్మల, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుబ్బూరి బీరుమల్లయ్య, డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అబ్బగాని వెంకట్‌గౌడ్, టీజీఏ జిల్లా అధ్యక్షులు చిక్క ప్రభాకర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, టీఆర్ఎస్ నాయకులు అతికం లక్ష్మీనారాయణగౌడ్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, సిలువేరు ఎల్లయ్య, సిలువేరు మధు, మహేందర్,వ్యవసాయాధికారులు, రైతులు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



రైతులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



గౌడ కంఠం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్

ఆత్మకూరు(ఎం): గీత కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని శాసన మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ అన్నారు. పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠం మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్దయ్యగౌడ్ నూతన సంవత్సరం సందర్భంగా ప్రచురించిన క్యాలెండర్‌లను గురువారం హైదారాబాద్‌లోని శాసన మండలి ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావ్, నాయకులు మల్లేశంగౌడ్, మహేశ్, వినయ్, గణేశ్, భిక్షపతి పాల్గొన్నారు.

గ్రామాలు సందర్శించిన ట్రైనీ ఐఏఎస్

చౌటుప్పల్ రూరల్: దేవలమ్మనాగారం, కొయ్యలగూడెం గ్రామాలను గురువారం ట్రైనీ ఐఏఎస్ ఏ.ప్రియాంక సందర్శించారు. ఈ గ్రామాలను ఆమె బహిర్గత మలమూత్రవిసర్జన గ్రామాలుగా తీర్చిదిద్దడానికి దత్తత తీసుకున్నారు. అందులో భాగంగా ఆమె ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న నూతన మరుగుదొడ్లను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 15వరకు గ్రామాల్లో 100శాతం మరుగుదొడ్లను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆమె వెంట సర్పంచ్‌లు వర్కాల మహేందర్‌గౌడ్, మాచర్ల కృష్ణ, ఎంపీడీవో రజిత, ఎంపీటీసీలు కంది జంగమ్మ భూపాల్‌రెడ్డి, మల్కాపురం నర్సింహ, ఏపీవో ప్రశాంతి, వీఆర్వో దబ్బేటి కృష్ణ ఉన్నారు.



మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న ప్రియాంక

రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : జిల్లాలోని కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల భూసేకరణలో నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల భూసేకరణలో రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారంపై ఆర్డీవోలు, సంబంధిత ఇంజనీర్లు, భూసేకరణ అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ ఎంత మేరకు జరిగింది..వాటి వివరాలను, దేవాదుల ప్రాజెక్టు భూసేకరణ ఏ మేరకు సేకరించారు.. సంబంధిత రైతులు ఎంత భూమి కోల్పోతున్నారో వారికి చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే చెల్లించాలని కలెక్టర్ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ఎక్కడ ఏ స్థాయిలో పనులు జరుగుతున్నాయో సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఆలె ప్రియాంక, డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డి, ఆర్డీవోలు భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్, భూసేకరణ డిప్యూటి కలెక్టర్ శివాజీ, ఆయా ప్రాజెక్టుల డీఈలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

భువనగిరి టౌన్ : దివ్యాంగులు ఆత్మనూన్యత భావాన్ని పారద్రోలి ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మహిళాభివృద్ధి, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 209 జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరుచుక్కలతో గుడ్డి వారందరూ చదువుకునేలా, ఉద్యోగాలు చేసేలా చేసిన వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అన్నారు. దివ్యాంగులకు అవసరమైన అన్ని ఉపకరణాలను, మ్యారేజ్ ఇన్సెంటీవ్‌లను వెంటవెంటనే అందజేయాలన్నారు. అంతకుముందు లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ శారద, ప్రాజెక్టు మేనేజర్ రమణ, ఎస్సీ సంక్షేమశాఖ అధికారి రామారావు, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట రంగయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నిమ్మయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షుడు నర్సింహ పాల్గొన్నారు.



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డి

జాతివైరం మరిచి స్నేహం

చూసి సంబుర పడుతున్న గ్రామస్తులు

ఆలేరు రూరల్: స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అంటూ సాగిపోతున్నాయి కోతి, గొర్రెలు. మానవులు నేటి రోజుల్లో కోట్లాడుకుంటుంటే, కలహహించు కోవాల్సిన రెండు విరుద్ధ జంతువులు కలిసి ఉంటుండడం అద్భుతం. వాటి స్నేహాన్ని చూసి ప్రజలే అబ్బురపడుతున్నారు. కోతి, గొర్రెల మందతో జీవనం చేస్తున్న సంఘటన షారాజిపేటలో చోటు చేసుకుంది.

పెరటిలో పెనవేసుకున్న బంధం... గ్రామంలోని ఊరి చివరన గొర్రెల యజమాని బండ పర్వతాలుకు గొర్రెల దొడ్డి ఉంది. అందులో వందకు పైగా గొర్రెలున్నాయి. అప్పుడప్పుడు దొడ్లోకి కోతులు వచ్చేవి. నెల రోజుల కింద తన దొడ్డిలో కోతిపిల్లను చూసిన యజమాని దానిని వెళ్లగొట్టడానికి ప్రయత్నించినా వెళ్లలేదు. నాలుగైదు రోజులు వెళ్లగొట్టినా, వెళ్లక పోవడంతో ఊరుకున్నాడు. రోజు తన మందతో కోతిపిల్ల రావడం, రక్షణగా ఉంటుండడాన్ని గమనించి, తాను తెచ్చుకున్న టిఫిన్‌లో నుంచి అన్నం పెడుతుండడంతో, గొర్రెలతోనే కాదు, అతనితో కూడా స్నేహం మెలిగింది.

ఇతర జంతువులు రాకుండా కాపలా... గొర్రెల మందలోకి యజమాని తప్ప ఇతరులెవ్వరు రాకుండా రక్షణగా ఉంటున్నది. గొర్రెల వద్దకు ఇతర జంతువులు, మనుషులు గాని వస్తే బెదిరిస్తుంది. మందతో పాటే ఉంటూ, వాటి తోనే నిద్రిస్తుంది. గొర్రెలపై ఉన్న గోమారులు, పేలను తొలగిస్తూ, వైద్యుడిగా సేవలందిస్తున్నది. కోతిపిల్ల గొర్రెలపై సవారి చేస్తూ వెళ్తుండడం, పడుకొని పోవుచుండడం, తన చిలిపి చేష్టలను చూస్తూ, గ్రామస్తులు, వాహనదారులు సంబురపడుతున్నారు.



మొదట చూసి నేనే నమ్మలేదు



తన గొర్రెలతో స్నేహంగా ఉండడాన్ని చూసి, మొదట నేనే నమ్మలేక పోయా. గత నెల రోజులుగా గొర్రెలతో సోపతి ఏర్పడింది. నేను దగ్గరికి వెళ్లినా ఏమి అనదు. అడవిలో గొర్రెలతో తిరుగుతూనే, చెట్లపై ఉన్న పండ్లు, కాయలు కనిపిస్తే తింటుంది. నేను తెచ్చుకున్న టిఫిన్‌లో నుంచి అన్నం పెడితే తింటుంది. నా గొర్రెల వద్దకు జంతువులు రాకుండా అడ్డుకుంటుంది.

- బండ పర్వతాలు, గొర్రెల యజమాని, షారాజిపేట

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) (A): Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H_2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	**Column II**
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} - జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} - జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} - జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} - లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు - (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= {x/xεZ, x^2 < 30}



బి. K= {x/xεR, x^2 =1}

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= {x/x εN, x^2=4}

డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. **K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?**

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} - లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1

F = {1, -1}

n(F) = 2

4. **తుల్య సమితులు**

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. **ఉన్నత సమితి**

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసాష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

ఆలేరు
ntnews.com ntyadadri.com

పాఠశాలల తనిఖీ


రాజాపేట పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు

రాజాపేట: విద్యాశాఖ రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు శ్రీనివాస్, జోసెఫ్ గురువారం మండలంలోని రాజాపేట, రఘునాథపురం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరుశాతం, బోధన జరుగుతున్న విధానం ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ప్రధానోపాధ్యాయుడు పెంటపర్తి మాధవరెడ్డి రాష్ట్ర మానిటరింగ్ బృందం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వారు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. వారివెంట ప్రధానోపాధ్యాయులు మల్లేమాల, బాల్‌రెడ్డి, మాధవరెడ్డి ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ


పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్

ఆత్మకూరు(ఎం): నేరాలను అరికట్టడానికి సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించాలని రామన్నపేట సీఐ ఎన్.శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట సర్కిల్ పరిధిలోని మోత్కూర్, వలిగొండ, రామన్నపేట, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు మండలాల పరిధిలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆత్మకూరు(ఎం)లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన దుంప వెంకన్నను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య తగ్గడంతో పాటు ప్రజల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై కనకటి యాదగిరిగౌడ్, హెడ్‌కానిస్టేబుల్ వీరభద్రారెడ్డి, అహ్మద్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు

మోటకొండూర్: టీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డిని యాదగిరిగుట్టలోని వారి నివాసంలో కలిసి ఎంపీటీసీ ఎగ్గిడి బాలమ్మ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ భూమండ్ల ఐలయ్య, మాజీ ఎంపీటీసీ భూమండ్ల నరేందర్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహులు తదితరులు ఉన్నారు.


మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీటీసీ బాలమ్మ

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించండి

మోటకొండూర్: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశువర్ధకశాఖ భువనగిరి డివిజన్ ఏడీ డాక్టర్ జీవీ రమేశ్ అన్నారు. మండలంలోని కొండాపూర్‌లో గురువారం ఆయన మండల పశువైద్యాధికారి డాక్టర్ రాంమోహన్‌తో కలిసి టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 15 రోజులపాటు గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. మూడు మాసాలు నిండిన ప్రతి పశువుకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండు పెంటయ్య, మండల జేవీవో క్రాంతిరేఖ, చాడ ఎల్ఎస్ఏ సీహెచ్ మల్లారెడ్డి, చొల్లేరు డీఎస్ జె. ఐలయ్య, గోపాలమిత్ర సిద్ధులు, వేణు, అనీల్, రైతులు పాల్గొన్నారు.


గాలికుంటు నివారణ టీకా వేస్తున్న డాక్టర్ రాంమోహన్


ఆధార్ క్యాంపును ప్రారంభిస్తున్న సర్పంచ్ హరినాయక్

ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి: మండలంలోని మాధాపూర్‌లో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ హరినాయక్ సూచించారు. ఆయన గురువారం గ్రామంలో ఆధార్ క్యాంపును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆధార్ నమోదు చేసుకోనివారు, చిన్నపిల్లలు, మార్పులుచేర్పులు చేసుకునేవారు క్యాంపులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

శ్మశానవాటిక నిర్మాణ పనులు ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండలంలోని నర్సాపురంలో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించనున్న శ్మశానవాటిక పనులను ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామాలభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.అంబాబాయి, సర్పంచ్ కావటి ఉప్పలయ్య, ఉప సర్పంచ్ కీసరి మల్లారెడ్డి, ఏపీవో రమేశ్, ఉపాధిహామీ టీఏ యాదిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వార్డు సభ్యులు ఉషారాణి, లావణ్య, నాయకులు లింగయ్య, వెంకట్‌రెడ్డి, యాదయ్య, దేవనర్సయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న మహేంద్ర యువసేన నాయకులు

యాదగిరిగుట్ట టౌన్: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద గురువారం మహేంద్ర యువసేన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహేంద్ర యువసేన నాయకులు సాయి, అనీల్‌గౌడ్, శ్రీను, మహేశ్, నరేశ్, అర్జున్, విజయ్, ఉపేందర్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షకుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

తుర్కపల్లి: మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు కుట్టు శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శిక్షకులు ఈ నెల 6లోపు స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏపీవో యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోచంపల్లిలోని రామానందతీర్థ, నల్లగొండ డైట్‌లో శిక్షణ పొంది అర్హత సర్టిఫికెట్ ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఎంపికైక శిక్షకులకు నెలకు రూ.5వేలు గౌరవవేతనం అందుతుందన్నారు.

ఆత్మ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రాంమ్మూర్తి

రాజాపేట: ఆత్మ నూతన భవనాల నిర్మాణానికి గురువారం మండలంలోని రాజాపేట, రఘునాథపురంలో తహసీల్దార్ రామ్మూర్తి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ భవనాల నిర్మాణానికి అనుకూలమైన స్థలాలను గుర్తించి వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంమిడ్ల నరేందర్, ఊట్కూరి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు ఎర్రగోకుల కృష్ణ, బుడిగే రాములమ్మ, వీఆర్వోలు నరేశ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ సమాచారం

కూరగాయల ధరలు

టమాట	₹10	దోసకాయ	₹15
వంకాయ	₹24	ఆలుగడ్డ	₹26
బెండ	₹36	చిక్కుడు	₹46
పచ్చిమిర్చి	₹45	క్యారెట్	₹40
బీరకాయ	₹40	కీరదోసకాయ	₹32
కాకరకాయ	₹35	బీట్‌రూట్	₹35
దొండకాయ	₹24	క్యాప్సికం	₹34
గోకరకాయ	₹32	బీన్స్	₹45
క్యాబేజి	₹32	ఉల్లిగడ్డ	₹40
ఆనక్కాయ(1)	₹10	చామగడ్డ	₹30

చేపలు		నాటుకోడి	₹240
బొచ్చె, రవ్వ	₹150	**గుడ్లు**	
కొర్రమీను	₹450	గుడ్డు	₹5.00
బురదమట్టలు	₹250	డజన్‌కు	₹56
చికెన్		**మటన్**	
లైవ్ కోడి	₹115	మేక	₹500
బోన్‌లెస్	₹235	పొట్టేల్	₹550
స్కిన్‌లెస్	₹196	బోటి	₹250

సినిమాలు

లక్ష్మి : (యాదగిరిగుట్ట) : MCA (మిడిల్ క్లాస్ అబ్బాయ్)

గ్యాస్ సమాచారం

ఆలేరు రూరల్... జనవరి 1న బుక్ చేసుకున్న భారత్ గ్యాస్ వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. వివరాల కోసం, ఆన్‌లైన్ నెంబర్ 9440156789. ల్యాండ్‌లైన్ నెంబర్ 08685-281111.సెల్ నెంబర్ 8465045678.

- **ఆత్మకూర్(ఎం)...** మండలంలో వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు ఇస్తారు. ఆన్‌లైన్ నెంబర్ :9440156789. ల్యాండ్ లైన్ నెంబర్ : 086 94-287267.
- **తుర్కపల్లిలో...** శ్రీ వైష్ణవి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ సిలిండర్లను అందజేస్తారు. నూతన కనెక్షన్ల కో సం సంప్రదించాల్సిన నెంబర్లు 9550195232, 9912305419.
- **రాజాపేటలో...** మండల వినియోగదారులకు శుక్రవారం సిలిండర్లు ఇస్తారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 08685248248.

– ఆలేరు రూరల్



యాదాద్రిలో నేడు..

- యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని ఉదయం 4.00 గంటలకు తెరుస్తారు.
- ఉదయం 4.00 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ నిర్వహిస్తారు.
- ఉదయం 4.30 గంటల నుంచి 5.00 వరకు బిందెతీర్థం–ఆరాధన..
- ఉదయం 5.00 గంటల నుంచి 5.30 వరకు బాలబోగం(ఆరగింపు)..
- ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు సర్వ దర్శనాలు..
- ఉదయం 7.30 గంటల నుంచి 8.15 వరకు నిజాభిషేకం..
- ఉదయం 8.15 నుంచి 8.45 వరకు సహస్రనామార్చన..
- ఉదయం 8.45 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు సర్వదర్శనములు..
- మధ్యాహ్నం 12.00 నుంచి 12.30 వరకు మహారాజబోగం(ఆరగింపు)..
- మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 వరకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 వరకు ద్వారబంధనం..
- సాయంత్రం 4.00 నుంచి 5.00 వరకు ప్రత్యేక దర్శనాలు..
- సాయంత్రం 5.00 నుంచి 7.00 వరకు సర్వ దర్శనాలు..
- రాత్రి 7.00 నుంచి 7.30 వరకు తిరువారాధన..
- రాత్రి 7.30 నుంచి 8.15 వరకు సహస్రనామార్చన..
- రాత్రి 8.15 నుంచి 9.00 వరకు సర్వదర్శనాలు..
- రాత్రి 9.00 నుంచి 9.30 వరకు మహానివేదన(ఆరగింపు)..
- రాత్రి 9.30 నుంచి 9.45 వరకు శయనోత్సవం అనంతరం ద్వారబంధనం..

పాతగుట్టలో..

- ఉదయం 5 గంటలకు సుప్రభాతం..
- 5.30 గంటలకు ఆరాధన, బిందె తీర్థం..
- 6.15 గంటలకు బాలబోగము..
- 6.45 గంటలకు సర్వదర్శనాలు..
- 8 గంటలకు నిజాఅభిషేకం..
- 8.30 గంటలకు సహస్రనామార్చన..
- 9 గంటలకు సర్వదర్శనాలు..
- మధ్యాహ్నం 12 గంటలకు మహారాజబోగం..
- 12.30 గంటలకు సర్వదర్శనాలు..
- మ. ఒంటిగంటకు ద్వారబంధనము..
- 2 –3 గంటల వరకు ప్రత్యేక దర్శనాలు..
- 3 గంటల నుంచి సర్వ దర్శనాలు..
- 5.30 గంటలకు అలంకార సేవోత్సవం ..
- 6.45 గంటలకు ఆరాధన, సహస్రనామార్చన ..
- 7.30 గంటలకు నివేదన..
- 8 గంటలకు ద్వార బంధనము ..

– యాదగిరిగుట్ట టౌన్

మత్స్యగిరి గుట్టలో..



- వలిగొండ మండలం వెంకటాపురంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ..
- 6.00 గంటలకు స్వామి నిజాభిషేకం..
- 7 గంటలకు అర్చన కార్యక్రమాలు..
- 8.30 గంటలకు తీర్థగోష్టి..
- 9 గంటలకు దర్శనం, అర్చనలు ఆరంభం..
- 12గంటలకు మహానైవేద్యం ..
- 5గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణము,
- 5.30 గంటలకు నైవేద్యం,తీర్థగోష్టి..
- 6.00 గంటలకు ద్వార బంధనాలు..

– వలిగొండ

యాదాద్రి ఆలయంలో శ్రీవారికి నిత్యపూజలు

శ్రీరామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం

యాదగిరిగుట్ట టౌన్ : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారి ఆలయంలో గురువారం శ్రీవారికి నిత్యపూజలు జరిగాయి. ఉదయం బాలాలయంలో శ్రీవారిని అభిషేకించి అర్చనలు చేశారు. మండపంలో అష్టోత్తర పూజలతో పాటు హోమం నిర్వహించారు. బాలాలయంలో కల్యాణమూర్తులను ఊరేగించి నిత్య కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం బాలాలయంలో స్వామి అమ్మవారలను దివ్య మనోహరంగా అలంకరించి జోడు సేవలు నిర్వహించారు. సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు, కల్యాణోత్సవం, ఊరేగింపు సేవలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వత వర్దనీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో శివుడికి అభిషేకం, అర్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. (భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. పాత లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో భక్తుల సందడి నెలకొంది. రద్దీ కారణంగా కొండపైకి వాహనాలను అనుమతి నిరాకరించిన పోలీసులు భక్తుల సౌకర్యార్థం కొండ కింద తులసి వనంలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశారు. 0



శ్రీవారి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు



బాలాలయంలో భక్తుల కోలాహలం

108లో ప్రసవం... తల్లిబిడ్డ క్షేమం

భువనగిరి అర్బన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ టీటీడీ కల్యాణ మండపం సమీపంలో నివాసముంటున్న కమలకు గురువారం పురిటినొప్పులు వచ్చాయి. సమీపంలోని ఇంటి యాజమానులు 108 వాహనానికి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది ఆమెను దవాఖానకు తరలించేందుకు ప్రయత్నించారు. అయితే నొప్పులు ఎక్కువ కావడంతో 108లోనే ప్రసవం నిర్వహించారు. కమలకు పాప జన్మించింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. 108 స్టాఫ్ మల్లారెడ్డిని స్థానికులు అభినందించారు.



పాపను బంధువులకు చూపెడుతున్న 108 సిబ్బంది

విషసంస్కృతికి దూరంగా ఉండాలి

రామన్నపేట: విద్యార్థులు విష సంస్కృతికి దూరంగా ఉండి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలలను నిజం చేసి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని రామన్నపేట ఎస్సై బి.నాగన్న కోరారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురువారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సై పాల్గొన్నారు . ఆడపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ జి.నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె.మణి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, ఉపాధ్యాయులు రషీద్, రమేశ్, జోసఫ్, శ్యామ్, నరేశ్, శ్రీలత, ప్రసన్న, రాజమని, రూప, జానకి, ఉమారాణి, గోపిశ్రీ, మాధవి పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం : మండల కేంద్రంలో పీఆర్టీయూ టీఎస్ 2018 క్యాలెండర్, డైరీని ఎంపీడీవో సరస్వతి గురువారం ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండలాధ్యక్షుడు ఏవీ నర్సింహరావు, ప్రధానకార్యదర్శి చలపతిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు నర్సింహనాయక్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అండాలు, నీలాబాయి, వెంకన్న , హరికిషన్‌రెడ్డి పాల్గొన్నారు.



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై నాగన్న, పాఠశాల యాజమాన్యం



క్యాలెండర్,డైరీని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సరస్వతి

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం కబడ్డీ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు పెద్దల చక్రపాణి, ప్రధాన కార్యదర్శి కొమ్ము ఎల్లేశ్ గురువారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, చతుర్థ బహుమతి రూ.7500 తో పాటు మెమెంటో ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలిచిన టీమ్ సభ్యులు 9652373787, 9502503707, 9848919234, 9603637272 ను సంప్రదించి తమ టీమ్‌ల పేర్లు వివరాలను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

6న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ పర్యటన

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఈ నెల 6న మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో పర్యటించనున్నారని టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొణతం యాకుబ్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలో జరుగనున్న సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న తర్వాత అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయికుంట, చిన్నపడిశాల, మోత్కూరు మండలపరిధిలోని అనాజిపురం గ్రామాల్లో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, టీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నిమ్మల వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు కడారి సైదులు, దబ్బెటి నర్సయ్య, రైతు సమన్వయ కమిటీ మండల కో అర్డినేటర్లు కొండ సోంముల్లు, టీ మేఘారెడ్డి, నాయకులు బి.సైదులు, మధు, పోన్నబోయిన రమేశ్, ఎంపీటీసీ పానుగుళ్ల విష్ణుగౌడ్, టీఆర్‌ఎస్వీ నాయకులు శ్రీకాంతాచారి, శివచందన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వారికే గ్యాస్ పంపిణీ

మోత్కూరు : భారత్ గ్యాస్ వినియోగదారులు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయబడుతాయని మండల భారత్ గ్యాస్ గోదాం ఇన్‌చార్జి ఎన్.ఆంజనేయులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మోత్కూరు సివిల్ సప్లయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఆన్‌లైన్‌లో బుకింగ్‌ను అనుసంధానం చేసుకోవాలన్నారు.ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9440156789, కార్యాలయం ల్యాండ్ లైన్ ఫోన్ నెం: 08694 227272కు సంప్రదించాలన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఆనందం



మోత్కూరు : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మోత్కూరు యూనిట్ కార్యాలయం అధ్యక్షుడిగా మర్రి ఆనందంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన ఆనందం అధ్యక్షుడిగా, సహాధ్యక్షుడిగా మలిపెద్ది సత్తిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మేడి రామనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా సూరోజు భాస్కరాచారి, కార్యనిర్వాహక కార్యదర్శిగా మోత్కూరి బ్రహ్మచారిలను ఎన్నుకున్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేయనున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ సభ్యత్వ నమోదు

రామన్నపేట : సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండల కేంద్రంలోని మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ చేపట్టారు ఈ నెల 23న మండల మహా సభలు జరుగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కళ్లెం రామచంద్రం, లగ్గోని యాదయ్య, బాలగొని మల్లయ్య, ఏనుతల రమేశ్, జగన్నాథం, సుగుణమ్మ, పేకర్ పాల్గొన్నారు.

- పాతికేళ్ల వయసు దాటినా పసిపిల్లల మనసే..
- ఒకే ఊళ్లో 23మంది బుద్ధిమాంధ్యులు
- భారమైనా సాకుతున్న తల్లిదండ్రులు

ఆకలైతుందని అడగలేరు.. ఆ అన్నమే తినలేరు.. స్నానపానాదులు చేయలేరు.. ఎప్పుడేమి చేస్తారో తెలియదు.. ఇలా వారంతా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా ఒకే ఊరిలో 23 మంది బుద్ధిమాంధ్యులు తల్లి దండ్రుల పర్యవేక్షణలో కాలం వెళ్లదీస్తున్నారు.
– నూతనకల్



విధి వంచితులు..

సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో 23 మంది బుద్ధిమాంద్యంతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన నిమ్మనగోటి వెంకన్న, గుండెబోయిన అవిలయ్య, ముల్కలపల్లి రమేష్, నిమ్మనగోటి శేఖర్, బ్రహ్మాండ్లపల్లి శ్రీనివాస్, కాటి భద్రాజీ, మద్దెల యాదమ్మ, బొమ్మగాని సూరంభ, బోల్క అంజితో పాటు ఆ గ్రామంలో ఇంకా 14 మంది వరకు ఇలాంటి వారు ఉన్నారు. విధి వంచితమో ఏమో తెలియదు కానీ ఒకే గ్రామంలో సుమారు 23 మంది యుక్త వయస్సు వచ్చినప్పటికీ మానసిక వైకల్యంతో బాధ పడుతున్నారు.

ఇంత వయసు వచ్చినా తల్లిదండ్రులు చిన్న పిల్లల్లా వారిని సాకుతున్నారు. వృద్ధులమైన తాము చనిపోతే పిల్లల పరిస్థితి ఏమిటని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.



కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు..

పొంతన లేని మాటలు.. మెళ్లె కన్నులు.. వారు ఎక్కడికి వెళ్తున్నారో.. ఎందుకు వెళ్తున్నారో తెలియదు. ఇలా ఉన్న వారిని ఎప్పుడూ కాపాడుకుంటూ తల్లిదండ్రులు వారి చుట్టే ఉంటారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తమ తదనంతరం వారి పరిస్థితి ఏమిటని దిగులు చెందుతున్నారు.

వీరిలో ఏ ఒక్కరికీ పెళ్లి కాలేదు. హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం కాకుండా ఉండకూడదు కాబట్టి జిల్లేడు చెట్టుతో వారికి వివాహం జరిపించాలని పలువురు తల్లిదండ్రులు అంటున్నారు. దాతలు ముందుకొచ్చి ఆర్థికసాయం చేసి చికిత్స అందిస్తే మామూలు జీవితం గడిపే అవకాశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

32 ఏళ్లొచ్చినా..

నా కొడుక్కి 32 ఏళ్ల వయసు.. అయినా ఇంటికాన్నే ఉంటడు. ఏమి చేస్తడో వాడికే తెలియదు. వాడిని చూసుకుంటెందుకు ఎప్పుడూ ఎవరో ఒకరు ఉండాలి. నేనే ఉండి చంటిపిల్లాడిలా చూసుకుంటున్న.
– నాగరత్తమ్మ, బ్రహ్మాండ్లపల్లి శ్రీనివాస్ తల్లి

పడరాని కష్టాలు

నా బిడ్డ బుద్ధిమాంధ్యం వల్ల పడరాని కష్టాలు పడుతున్నాం. ఏం పనీ చేసుకోలేడు. మేమెక్కడికి వెళ్లినా మాతో పాటే తీసుకెళ్తాం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం.
– బోర శ్రావణి తల్లి



పెళ్లి చేసుకునే వారు లేరు

నా కొడుక్కి పెళ్లి చేద్దామన్నా చేసుకునే వారు లేరు. ఇలాంటి వారికి ప్రభుత్వం ప్రత్యేక ఆశ్రమం ఏర్పాటు చేయాలి.
– లింగయ్య, గుండబోయిన అవిలయ్య తండ్రి

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు, ప్రజాస్వామ్యంలో ప్రజలు నిజాయితీ సమర్ధత గల నాయకుడ్ని ఎన్నుకోవడానికి ఓటే వజ్రాయుధం. ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం పదికాలాల పాటు పరిఢవిల్లుతుంది. అర్హులందరికీ ఓటుహక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తుంది. జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదయ్యేందుకు వీలు కల్పించింది. ఇందుకు పదో తరగతి సర్టిఫికెట్ ఇచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.
– నేరేడుచర్ల

యువతా మేలుకో..

ఓటు నమోదు చేసుకో..!



- ఓటు.. నవశకానికి నాంది
- 18 ఏళ్లు నిండితే అర్హులు
- నమోదుకు మరో అవకాశం

ఈ నేపథ్యంలో గతంలో ఓటుహక్కు పొందిన వారంతా సమీప బూత్ లెవెల్ కేంద్రాల్లోని ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో, లేదో, తప్పులున్నాయో అన్న విషయం పరిశీలించుకోవాలి. జాబితాలో తమ పేర్లు లేకుంటే వెంటనే అక్కడ ఓటు నమోదు చేసుకొనే అవకాశం వచ్చింది. 01-01-2017 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకునేందుకు ఇదే మంచి అవకాశం. ఓటరు ముసాయిదా జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యాక్రమాలను చేపడుతున్నారు. 2017



జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యవకులు ఫారం-8లో దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో పాటు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, రేషన్, ఆధార్ కార్డులతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రం జతచేయాలి.

ఏ ఫారం ఎందుకంటే :

- ఫారం-6 : కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6ను ఉపయోగించాలి. రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు. (లేకుంటే నివాస చిరునామ ధ్రువీకరణ పత్రం జతపరచాలి)
- ఫారం-7 : ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుల కోసం ఫారం-7ను ఉపయోగించాలి. విచారించిన తర్వాత పేర్లు తొలగిస్తారు.
- ఫారం -8 : పేరు, పుట్టిన తేదీల్లో తప్పులను సవరించేందుకు ఫారం -8ను పూరించి ఇవ్వాలి. ఈ ఫారానికి సరిచేయాల్సిన పేరుకు సంబంధించిన డిక్లరేషన్, 10వ తరగతి మార్కుల జాబితా, డ్రైవింగ్ లైసెన్స్, లేదా ఏదో ఒక దానిని జతపరచాలి.
- ఫారం -8ఏ : చిరునామా మార్చేందుకు ఫారం-8ఏను ఉపయోగించాలి. ఒక ప్రాంత నుంచి మరో ప్రాంతానికి బదిలీ అయిన వారు పూర్వ చిరునామాతో ఉన్న గుర్తింపు కార్డు జీరాక్సును, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని జతపరిస్తే సరిపోతుంది.
- ఫారం- 6ఏ : ఎన్నారైలు ఫారం-6ఏను ఉపయోగించాలి. ఇందుకు తాము నివాసముంటున్న దేశాలలో సిటిజన్ మెంబర్‌షిప్ లేదని, అక్కడి అంబాసిడర్‌తో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది.

ఓటరుగా దరఖాస్తు చేసుకోండి



ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారం-6 పూర్తి చేసి దృవీకరణ పత్రాలను తప్పక జతపర్చాల్సి ఉంటుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
– కృష్ణానాయక్, తహసీల్దారు, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లా

రంగవల్లులు

• సంస్కృతి ప్రతిబింబాలు

నూతన సంవత్సర ఆరంభంలో సంక్రాంతి పండుగ వచ్చేదాకా మహిళల రంగవల్లులతో ఇళ్ల వాకిళ్లు కళకళలాడుతాయి. ఈ రంగవల్లులు మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతీకలని చెప్పకోవచ్చు. పురాణ గాథలు, రుగ్వేదాల్లో ముగ్గుల ప్రాముఖ్యతను గురించి ఉన్నాయి. రంగవల్లులు లను కొత్తదనానికి, స్వాగతానికి సూచికలుగానే కాకుండా సందర్భాన్ని బట్టి పలు అర్థాలు చెప్పకుంటారు. రంగవల్లులు తీరు తెన్నులు పలు సందర్భాలలో పలు కోణాల్లో అర్థానిస్తాయి. ఆ అర్థానికి తగ్గట్టుగానే అవి చూడముచ్చటైన ఆకారాన్ని సంతరించుకుంటాయి. ఏ శుభకార్యాలు లేక పోయినా ఈ నెలలో ప్రతి ఇంటి ముందు తీరొక్క ముగ్గులు దర్శనమిస్తాయి. పూర్వకాలంలో నైతే పెద్దలు పొయ్యి మీద ముగ్గు వేసిన తరువాతే వంట చేయడం ప్రారంభించేవారట! జనవరి నెలను రంగవల్లుల లేదా సంక్రాంతి ప్రత్యేక నెలగా చెప్పకుంటారు. ఈ సందర్భంగా రంగవల్లులు తీరు తెన్నులపై అందిస్తున్న ప్రత్యేక కథనం.
– భానుపురి



ముగ్గులు వేయడం కూడా ఓ కళగా చెప్పుకోవచ్చు. ముగ్గులు సప్తవర్ణాలతో చూడ ముచ్చటగా కొలువు దీరుతాయి. ఈ రంగ వల్లులను పవిత్ర రేఖలుగా భావించి దృష్టశక్తులు ఇంటి గుమ్మాన్ని కూడా తొక్కలేవు అని పూర్వకాలంలో ప్రజలు నమ్మేవారు. రంగవల్లులను తీర్చిదిద్దడానికి బియ్యపు పిండిని, రాతిపిండిని, శుద్ధపిండిని వాడుతారు. ఇక పొద్దున్నే వ్యాయామం చేయలేని మహిళలకు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమవుతుంది. సమయ సందర్భాలకు తగట్టుగా ముగ్గులు తమ రుపాలను స్వభావాలను పూర్తిగా మార్చుకుంటాయి. రంగవల్లుల అల్లికలో రహస్య భాష దాగి ఉంది అని అంటారు పురోహితులు. వాత్సాయనుడు తన కామసూత్ర మహాకావ్యంలో ప్రేమ ముగ్గుల గురించి కూడా ప్రస్తావించాడు. అవి ప్రేయసి, ప్రియులకు మాత్రమే ఆ ముగ్గుల్లో ఉండే రహస్య భాష అర్థమయితుందని రాశాడు.

యజ్ఞ యాగాదుల్లో ప్రత్యేక స్థానం

యజ్ఞ యాగాదుల్లో రంగవల్లులకు ప్రత్యేకస్థానం ఉంది. పురాణాల్లో, పూర్వకాల సంప్రదాయాల్లో పురోహితులు రంగవల్లి వ్రతాన్ని కూడా జరిగించేవారట. దీన్లో నెల రోజులపాటు ఒక కుటుంబంలోని వారంతా భవిష్యత్తులో వారు కోరుకుంటున్న భవిష్యత్ తీరును నెల రోజుల వరకు ప్రతిరోజు నిర్దిష్ట సమయంలో ఆ సంబంధిత కలల ముగ్గులు వేసేవారట. ఆ విధంగా వేయడం వల్ల రానున్న కాలంలో అవి నిజమవుతాయని వారి నమ్మకం. తంత్రశాస్త్రానికి ఉన్న అనేక ఆధారాల్లో అష్టదిగ్బంధన ముగ్గులు కూడా ఒకరకమట. తంత్ర శక్తి ముగ్గుల్లో కూడా దాగి ఉంటుందని తంత్ర శాస్త్ర నిపుణులకు నమ్మకం. పరిసరాల ప్రభావం మనిషి జీవితంపై పలు రకాలుగా ప్రభావితం చూపుతుంది. ఏదైనా ఇంటిముందు చూడముచ్చటైన రంగవల్లులు ఉంటే ఆ ఇంట్లో వారందరూ సంప్రదాయబద్ధమై జీవితం గడుపుతారని నిదర్శనం. అదే విధంగా ఆ ఇంట్లో అడుగు పెడితే ప్రశాంతమైన మనస్సు చేకూరుతుందట. ఇవేకాక ముగ్గుల్లో గృహవాస్తు, ఆలయవాస్తు, ఖగోల విజ్ఞాన రహస్యాలు కూడా దాగి ఉంటాయని నమ్మకాలు ఉన్నాయి.

రంగవల్లులు రకాలు..



రంగవల్లులు స్త్రీ సమాజానికి వారి సృజనాత్మక శక్తికి నిరూపణలుగా, నిదర్శనంగా చెప్పుకుంటారు. వారు మునివేళ్లపై కూర్చొని చుక్కలను కలుపుతూ దిక్కులను ఒక్క దగ్గరికి తీసుకు వస్తున్నప్పుడు రంగవల్లులకు వచ్చే రూపును చూసి తమను తాము మరచిపోతారు. సంక్రాంతి అంటేనే మహిళలు రంగవల్లుల పండుగగా చెప్పుకుంటారు. సంక్రాంతి పండుగ రోజుల్లో వేసే ముగ్గుల్లో ఏ ఇతర ముగ్గుల్లో లేని విషిష్టతలుంటాయి. వాటిల్లో గొబ్బెమ్మలు, రంగులు, బంతిపూలు, రేగిపండ్లు, నవ ధాన్యాలు, సూర్య చంద్రుల ఆకృతులు, గోవు మహాలక్ష్మి ఆ ముగ్గుల్లో చూడముచ్చటగా ఆకర్షణీయంగా కొలువుదీరుతాయి. కొత్త సంవత్సరం ముగ్గుల్లో కనిపించే సంవత్సర సంఖ్యను తెలిపే అక్షరాల ఆకృతి అందమైన రంగులతో అందరిని ముగ్దుల్ని చేస్తుంది. ముగ్గులో కనిపించే వివిధ డిజైన్లన్నీ ప్రకృతి నుంచి వచ్చినవే. దీన్లో పూలు, పక్షులు, జంతువులు ఇవే గాక వారికొచ్చిన తలంపులన్నీ చుక్కల్లో పెట్టగల సమర్థులు స్త్రీలు. సంక్రాంతి రథం ముగ్గును పూర్వకాలంలో అధికంగా వేసేవారు. పెళ్లి ముగ్గులు వధూవరుల ఐక్యతకు సూచికగా ఉంటాయి. వధూవరులకు పెళ్లి సమయంలో వారి పీటల కింద వేసే ముగ్గులను పీట పట్టి అంటారు. దీన్లో ఇంద్ర ధనుస్సు, మయూరాలు, మన్మథుడి ఆయుధం, చెరుకు విల్లు కొలువు దీరుతాయి. ద్రావిడులు చుక్కలతో, ఆర్యులు గీతలతో ముగ్గులు వేసేవారు. ప్రస్తుతం మహిళలు శంఖం, చక్రం ముగ్గులు ఎక్కువగా వేస్తున్నారు. పద్మం, సంపెంగ ముగ్గులు తక్కువగా వేస్తున్నారు.

ఎక్కడ వేయాలి..

ముగ్గులను సంప్రదాయబద్ధంగా ఇంటి గుమ్మం ముందు నేలను శుభ్రం చేసి కళ్ళాపి చల్లి సుద్ద పిండితో వేస్తారు. పురాణాల్లో అయితే వధూ వరులు కూర్చునే ప్రతి చోటా ఓ చిన్న ముగ్గయినా వేయాలని ఉండేదని పురోహితులు చెప్తున్నారు. ఇంటి ముందు కొలువుదీరిన రంగవల్లులు, వివిధ ఆకృతులు చుక్కలతో ఆకాశంలో ఉన్న నక్షత్ర మండలిని తలపిస్తాయి. ముగ్గున్న ఇంట్లోకి వెళితే ప్రశాంతత అని పిస్తదని భావిస్తారట. ముగ్గులు వికాస జీవితానికి ప్రతీకలుగా చెప్పుకుంటారు. ముగ్గులు వేయాలంటే బుర్రను వాడాల్సిందేనని చెప్తారు. శభకార్యం జరిగే ఆవరణం ముందు, ధాన్య రాశులన్న గాదె ముందు, పొయ్యి వెలిగించే చోట, విసుర్రాయి ముందు, విస్తళ్ల ముందు, దేవుడి గదిలోనూ చిన్న చిన్న ఆకృతుల్లోనైనా ముగ్గు వేసుకోవాలని పురణాలు చెప్తున్నాయి.

బహుళ ప్రయోజనాలు

ముగ్గు నమ్మకాలపై పురణాల్లో పలు గాథలు ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. మనం ఆచరించే ఏ ఆచారమూ మూఢనమ్మకం కాదు. మన ఆచార, సంప్రదాయాలన్నీ అనేకానేక అర్థాలు, పరమార్థాలు ఉన్నాయి. ముగ్గు వెనుక పలు పరమార్థాలే కాదు బహుళ ప్రయోజనాలున్నాయి. ఇళ్ల ముంగిళ్లలో కల్లాపి చల్లి, గుల్ల సున్నంతో ముగ్గులేయడం క్రిమికీటకాల సంహారానికి తోడ్పడుతుంది. ఆవుపేడతో కల్లాపి రోగనిరోధకశక్తి పెంపొందించడానికి తోడ్పడుతుంది. వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న లేదా చూసిన ముగ్గులు గుర్తుకు తెచ్చుకుంటూ వేయడం వలన ధారణశక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఇరుగు పొరుగు ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల వారి మధ్య స్నేహం పెంపొందుతుంది.





సందర్భానికో ముగ్గు....
ముగ్గు శాస్త్రం ప్రకారం ముగ్గుల తీరు సందర్భానికో రకంగా ఉంటుంది.

ముగ్గు రకం.. అది వేసే సందర్భాలు

1. పీటముగ్గు....నూతన వధూవరులు భోజనం చేసే ప్రాంతం
2. గొబ్బెమ్మ ముగ్గు..... సంక్రాంతి పండుగ రోజు
3. అష్టలింగ ముగ్గు....... ఆలయ ముంగిళ్లలో..
4. రథంతో కూడిన ముగ్గులు...... అన్ని పండుగ రోజుల్లో
5. శ్రీ చక్ర ముగ్గులు.. అమ్మ వారి ఆలయాల్లో
6. సర్ప ముగ్గులు.. నాగుల చవితి, నాగుల పంచమి రోజు
7. నక్షత్రాల లాంటి ముగ్గులు.. గృహప్రవేశ సమయంలో గోడలకు వేసే ముగ్గు.

రాష్ట్రం - ముగ్గును పిలిచే పేరు

కేరళ	– పువిదల్ లేదా కోలం
తమిళనాడు	– కోలం
కర్ణాటక	– రంగోలి
మహారాష్ట్ర	– సంస్కార్ భారతి
రాజస్థాన్	– మందన
ఉత్తర ప్రదేశ్	– చౌక్ పూర్ణ
బెంగాల్	– అల్పన
ఛత్తీస్‌ఘడ్	– చోక్ పూర్ణం
బీహార్	– అరిపాన్
గుజరాత్	– సాధియా
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్	– ముగ్గులు, రంగవల్లులు

ముగ్గు చూడు.. మగువ మనసు చూడు..

నువ్వెంటో తెలుసుకోవాలంటే నీ దోస్తులను చూస్తే తెలుస్తుది అని అన్నాడు ఓ మహానుభావుడు. ముగ్గు శాస్త్రం ఏమి చెబుతుందంటే ముగ్గు శైలి చూసి మగువ మనసు తెలుసుకోవచ్చని ఘంటాపథంగా చెబుతుంది. ముగ్గు వేసే తీరులోనే మగువ మనసు అంచనా వేయవచ్చునేదే దీని సారాంశం. ముగ్గుల్లో గీసే గీతలు మన మనసు తాలుకూ ప్రతిబింబాలట!

ముగ్గు వేసే తీరు – అతివల మనస్థత్వం

- ముగ్గులో సన్న గీతలు గీస్తే... పొదుపురులని, అందానికి ప్రాధాన్యం ఇచ్చేవారని అర్థం
- లావు గీతలు గీస్తే – నిష్కల్మషంగా వ్యవహరిస్తారు
- లతలు, పద్మాలు, జంతువులు వేస్తే – ప్రకృతి ప్రేమికులని, హాస్యచరితులు
- చంద్రుడు, సూర్యుడు తామర పువ్వులు వేస్తే – సంప్రదామ బద్దులని, ఖగోళ శాస్త్ర ప్రేమికులు
- లతలు, తీగలు వేస్తే – సున్నిత స్వభావం ఉన్నవారు
- ముగ్గులో ధాన్యాలు వేస్తే – పంటల విలువ, ఆరోగ్య విలువలు తెలిసిన వారు
- ముగ్గులో అంకెలు వేస్తే – మార్పును ఆహ్వానించేవారని, డబ్బును ఖర్చు చేయడంలో జాగ్రత్తగా వ్యవహరిస్తారని అర్థం

ముగ్గులు.. మహలక్ష్మితో సమానం




నాకు ఖాళీ సమయం దొరికితే ముగ్గులపై ఓ పట్టు పడుతా. కొత్తకొత్తగా వేయడానికి ప్రయత్నిస్తా. ముగ్గులు మహాలక్ష్మీతో సమానం. ఇవి దైవ భక్తికి ప్రతీకలు. ఇంటిల్లి పాదికి క్షేమం, శుభకరం ముగ్గులు, ఆధునిక యుగంలో అపార్ట్‌మెంట్ గదుల్లో నివాసాలు ఉండాల్సి వస్తుంది. కనీసం కొత్త సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని మహిళలు ముగ్గులు వేయాలి. ఇది మన సంప్రదాయ ఆచారాల్లో ఓ ప్రధాన భాగం.
– వనమా ద్రాక్షాయిని, అధ్యాపకురాలు, సూర్యాపేట

ముగ్గులు.. మన సంస్కృతి.. విధిగా పాటిద్దాం




ముగ్గులేయడం మన సంస్కృతి. దీన్ని మనం విధిగా పాటిద్దాం. మన ప్రకృతిని, దాని విశిష్టతలను, మన సంప్రదాయాలను ముగ్గులు తెలుపుతాయి. ముగ్గులేయడం మహిళలకు ఇష్టమైన వ్యాపకం. దీన్లో బోలెడన్ని రకాలుంటాయి. చూస్తే వచ్చేవి కొన్ని ఉంటే, చెప్తే వచ్చేవి కొన్ని ఉంటాయి. అంతేగాక సొంత ఆలోచనలతో కూడా కొత్తవి సృష్టిచవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే రంగవల్లుల్ని తీర్చిదిద్దడంలో మహిళల సృజనాత్మకత బయటపడుతుంది. జీషాపింగ్ మహల్ సహకారంతో ప్రతి యేటా పట్టణంలోని పలు సంస్థలు నిర్వహిస్తున్న పోటీలకు చక్కటి బహుమతులు అందజేస్తారు.
– గండూరి పావని, కౌన్సిలర్, సూర్యాపేట















చిలుకా క్షేమమా..!

చిలుకమ్మా చిటికేయంగా.. రామ్మా చిలుకమ్మ.. పచ్చని చిలుకలు తోడుంటే.. పాటల చరణాలు గుర్తుకొస్తున్నాయి కదూ.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాంధీపార్కులోని ఓ చెట్టుపై రామ చిలుకలు సాయంకాలం వేళ ఇలా సందడి చేస్తూ చూపరులను ఆకట్టుకున్నాయి.
– ఫొటోలు : పి.సైదిరెడ్డి, ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

- పాతికేళ్ల వయసు దాటినా పసిపిల్లల మనసే..
- ఒకే ఊళ్లో 23మంది బుద్ధిమాంధ్యులు
- భారమైనా సాకుతున్న తల్లిదండ్రులు

ఆకలైతుందని అడగలేరు.. ఆ అన్నమే తినలేరు.. స్నానపానాదులు చేయలేరు.. ఎప్పుడేమి చేస్తారో తెలియదు.. ఇలా వారంతా మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా ఒకే ఊరిలో 23 మంది బుద్ధిమాంధ్యులు తల్లి దండ్రుల పర్యవేక్షణలో కాలం వెళ్లదీస్తున్నారు.

– నూతనకల్

విధి వంచితులు..



సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ మండలం మాచనపల్లి గ్రామంలో 23 మంది బుద్ధిమాంధ్యంతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన నిమ్మనగోటి వెంకన్న, గుండెబోయిన అవిలయ్య, ముల్కలపల్లి రమేష్, నిమ్మనగోటి శేఖర్, బ్రహ్మండ్లపల్లి శ్రీనివాస్, కాటి భద్రాజీ, మద్దెల యాదమ్మ, బొమ్మగాని సూరంభ, బోల్క అంజితో పాటు ఆ గ్రామంలో ఇంకా 14 మంది వరకు ఇలాంటి వారు ఉన్నారు. విధి వంచితమో ఏమో తెలియదు కానీ ఒకే గ్రామంలో సుమారు 23 మంది యుక్త వయస్సు వచ్చినప్పటికీ మానసిక వైకల్యంతో బాధ పడుతున్నారు.

ఇంత వయసు వచ్చినా తల్లిదండ్రులు చిన్న పిల్లల్లా వారిని సాకుతున్నారు. వృద్ధులమైన తాము చనిపోతే పిల్లల పరిస్థితి ఏమిటని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు..

పొంతన లేని మాటలు.. మెళ్లె కన్నులు.. వారు ఎక్కడికి వెళ్తున్నారో.. ఎందుకు వెళ్తున్నారో తెలియదు. ఇలా ఉన్న వారిని ఎప్పుడూ కాపాడుకుంటూ తల్లిదండ్రులు వారి చుట్టే ఉంటారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు తమ తదనంతరం వారి పరిస్థితి ఏమిటని దిగులు చెందుతున్నారు.

వీరిలో ఏ ఒక్కరికీ పెళ్లి కాలేదు. హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం కాకుండా ఉండకూడదు కాబట్టి జిల్లేడు చెట్టుతో వారికి వివాహం జరిపించాలని పలువురు తల్లిదండ్రులు అంటున్నారు. దాతలు ముందుకొచ్చి ఆర్థికసాయం చేసి చికిత్స అందిస్తే మామూలు జీవితం గడిపే అవకాశాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

32 ఏళ్లొచ్చినా..

నా కొడుక్కి 32 ఏళ్ల వయసు.. అయినా ఇంటికాన్నే ఉంటడు. ఏమి చేస్తడో వాడికే తెలియదు. వాడిని చూసుకుంటెందుకు ఎప్పుడూ ఎవరో ఒకరు ఉండాలి. నేనే ఉండి చంటిపిల్లాడిలా చూసుకుంటున్న.

– నాగరత్తమ్మ, బ్రహ్మండ్లపల్లి శ్రీనివాస్ తల్లి



పడరాని కష్టాలు

నా బిడ్డ బుద్ధిమాంధ్యం వల్ల పడరాని కష్టాలు పడుతున్నాం. ఏం పనీ చేసుకోలేడు. మేమెక్కడికి వెళ్లినా మాతో పాటే తీసుకెళ్తాం. కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాం.

– బోర శ్రావణి తల్లి



పెళ్లి చేసుకునే వారు లేరు

నా కొడుక్కి పెళ్లి చేద్దామన్నా చేసుకునే వారు లేరు. ఇలాంటి వారికి ప్రభుత్వం ప్రత్యేక ఆశ్రమం ఏర్పాటు చేయాలి.

– లింగయ్య, గుండబోయిన అవిలయ్య తండ్రి

యువతా మేలుకో..
ఓటు నమోదు చేసుకో..!

- ఓటు.. నవశకానికి నాంది
- 18 ఏళ్లు నిండితే అర్హులు
- నమోదుకు మరో అవకాశం





సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు, ప్రజాస్వామ్యంలో ప్రజలు నిజాయితీ సమర్థత గల నాయకుడ్ని ఎన్నుకోవడానికి ఓటే వజ్రాయుధం. ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం పదికాలాల పాటు పరిఢవిల్లుతుంది. అర్హులందరికీ ఓటుహక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తుంది. జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదయ్యేందుకు వీలు కల్పించింది. ఇందుకు పదో తరగతి సర్టిఫికెట్ ఇచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.

– నేరేడుచర్ల

ఈ నేపథ్యంలో గతంలో ఓటుహక్కు పొందిన వారంతా సమీప బూత్ లెవెల్ కేంద్రాల్లోని ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో, లేదో, తప్పులు న్నాయో అన్న విషయం పరిశీలించుకోవాలి. జాబితాలో తమ పేర్లు లేకుంటే వెంటనే అక్కడ ఓటు నమోదు చేసుకొనే అవకాశం వచ్చింది. 01-01-2017 నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకునేందుకు ఇదే మంచి అవకాశం. ఓటరు ముసాయిదా జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఓటు నమోదు కార్యాక్రమాలను చేపడుతున్నారు. 2017 జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ యవకులు ఫారం-8లో దరఖాస్తు చేసుకోవచ్చు. దీంతో పాటు రెండు పాస్ పోర్టు సైజు ఫొటోలు, రేషన్, ఆధార్ కార్డులతో పాటు వయస్సు ధ్రువీకరణ పత్రం జతచేయాలి.

ఏ ఫారం ఎందుకంటే :

- ఫారం-6 : కొత్తగా ఓటరు నమోదుకు ఫారం-6ను ఉపయోగించాలి. రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్ కార్డు. (లేకుంటే నివాస చిరునామ ధ్రువీకరణ పత్రం జతపరచాలి)
- ఫారం-7 : ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుల కోసం ఫారం-7ను ఉపయోగించాలి. విచారించిన తర్వాత పేర్లు తొలగిస్తారు.
- ఫారం -8 : పేరు, పుట్టిన తేదీల్లో తప్పులను సవరించేందుకు ఫారం -8ను పూరించి ఇవ్వాలి. ఈ ఫారానికి సరిచేయాల్సిన పేరుకు సంబంధించిన డిక్లరేషన్, 10వ తరగతి మార్కుల జాబితా, డ్రైవింగ్ లైసెన్స్, లేదా ఏదో ఒక దానిని జతపరచాలి.
- ఫారం -8ఏ : చిరునామా మార్చేందుకు ఫారం-8ఏను ఉపయోగించాలి. ఒక ప్రాంత నుంచి మరో ప్రాంతానికి బదిలీ అయిన వారు పూర్వ చిరునామాతో ఉన్న గుర్తింపు కార్డు జీరాక్సును, ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ పత్రాన్ని జతపరిస్తే సరిపోతుంది.
- ఫారం- 6ఏ : ఎన్నారైలు ఫారం-6ఏను ఉపయోగించాలి. ఇందుకు తాము నివాసముంటున్న దేశాలలో సిటిజన్ మెంబర్‌షిప్ లేదని, అక్కడి అంబాసిడర్‌తో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది.

ఓటరుగా దరఖాస్తు చేసుకోండి



ప్రభుత్వ ఆదేశాల మేరకు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. ఫారం-6 పూర్తి చేసి దృవీకరణ పత్రాలను తప్పక జతపర్చాల్సి ఉంటుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– కృష్ణానాయక్, తహసీల్దారు, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట జిల్లా

రంగవల్లులు

- సంస్కృతి ప్రతిబింబాలు

నూతన సంవత్సర ఆరంభంలో సంక్రాంతి పండుగ వచ్చేదాకా మహిళల రంగవల్లులతో ఇళ్ల వాకిళ్లు కళ కళలాడుతాయి. ఈ రంగవల్లులు మహిళల సృజనాత్మక నైపుణ్యానికి ప్రతీకలని చెప్పకోవచ్చు. పురాణ గాథలు, రుగ్వేదాల్లో ముగ్గుల ప్రాముఖ్యతను గురించి ఉన్నాయి. రంగవల్లులులను కొత్తదనానికి, స్వాగతానికి సూచికలుగానే కాకుండా సందర్భాన్ని బట్టి పలు అర్థాలు చెప్పకుంటారు. రంగవల్లులు తీరు తెన్నులు పలు సందర్భాలలో పలు కోణాల్లో అర్థానిస్తాయి. ఆ అర్థానికి తగ్గట్టుగానే అవి చూడముచ్చటైన ఆకారాన్ని సంతరించుకుంటాయి. ఏ శుభకార్యాలు లేక పోయినా ఈ నెలలో ప్రతి ఇంటి ముందు తీరొక్క ముగ్గులు దర్శనమిస్తాయి. పూర్వకాలంలో నైతే పెద్దలు పొయ్యి మీద ముగ్గు వేసిన తరువాతే వంట చేయడం ప్రారంభించేవారట! జనవరి నెలను రంగవల్లుల లేదా సంక్రాంతి ప్రత్యేక నెలగా చెప్పకుంటారు. ఈ సందర్భంగా రంగవల్లులు తీరు తెన్నులపై అందిస్తున్న ప్రత్యేక కథనం.

– భానుపురి





ముగ్గులు వేయడం కూడా ఓ కళగా చెప్పుకోవచ్చు. ముగ్గులు సప్తవర్ణాలతో చూడ ముచ్చటగా కొలువు దీరుతాయి. ఈ రంగ వల్లులను పవిత్ర రేఖలుగా భావించి దృష్టశక్తులు ఇంటి గుమ్మాన్ని కూడా తొక్కలేవు అని పూర్వకాలంలో ప్రజలు నమ్మేవారు. రంగవల్లులను తీర్చిదిద్దడానికి బియ్యపు పిండిని, రాతిపిండిని, శుద్ధపిండిని వాడుతారు. ఇక పొద్దున్నే వ్యాయామం చేయలేని మహిళలకు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమవుతుంది. సమయ సందర్భాలకు తగట్టుగా ముగ్గులు తమ రుపాలను స్వభావాలను పూర్తిగా మార్చుకుంటాయి. రంగవల్లుల అల్లికలో రహస్య భాష దాగి ఉంది అని అంటారు పురోహితులు. వాత్సాయనుడు తన కామసూత్ర మహాకావ్యంలో ప్రేమ ముగ్గుల గురించి కూడా ప్రస్తావించాడు. అవి ప్రేయసి, ప్రియులకు మాత్రమే ఆ ముగ్గుల్లో ఉండే రహస్య భాష అర్థమయితుందని రాశాడు.

యజ్ఞ యాగాదుల్లో ప్రత్యేక స్థానం

యజ్ఞ యాగాదుల్లో రంగవల్లులకు ప్రత్యేకస్థానం ఉంది. పురాణాల్లో, పూర్వకాల సంప్రదాయాల్లో పురోహితులు రంగవల్లి వ్రతాన్ని కూడా జరిగించేవారట. దీన్లో నెల రోజులపాటు ఒక కుటుబంలోని వారంతా భవిష్యత్తులో వారు కోరుకుంటున్న భవిష్యత్ తీరును నెల రోజుల వరకు ప్రతిరోజు నిర్దిష్ట సమయంలో ఆ సంబంధిత కలల ముగ్గులు వేసేవారట. ఆ విధంగా వేయడం వల్ల రానున్న కాలంలో అవి నిజమవుతాయని వారి నమ్మకం. తంత్రశాస్త్రానికి ఉన్న అనేక ఆధారాల్లో అష్టదిగ్బంధన ముగ్గులు కూడా ఒకరకమట. తంత్ర శక్తి ముగ్గుల్లో కూడా దాగి ఉంటుందని తంత్ర శాస్త్ర నిపుణులకు నమ్మకం. పరిసరాల ప్రభావం మనిషి జీవితంపై పలు రకాలుగా ప్రభావితం చూపుతుంది. ఏదైనా ఇంటిముందు చూడముచ్చటైన రంగవల్లులు ఉంటే ఆ ఇంట్లో వారందరూ సంప్రదాయబద్ధమై జీవితం గడుపుతారని నిదర్శనం. అదే విధంగా ఆ ఇంట్లో అడుగు పెడితే ప్రశాంతమైన మనస్సు చేకూరుతుందట. ఇవేకాక ముగ్గుల్లో గృహవాస్తు, ఆలయవాస్తు, ఖగోల విజ్ఞాన రహస్యాలు కూడా దాగి ఉంటాయని నమ్మకాలు ఉన్నాయి.

రంగవల్లులు రకాలు..

రంగవల్లులు స్త్రీ సమాజానికి వారి సృజనాత్మక శక్తికి నిరూపణలుగా, నిదర్శనంగా చెప్పుకుంటారు. వారు ముని వేళ్లపై కూర్చొని చుక్కలను కలుపుతూ దిక్కులను ఒక్క దగ్గరికి తీసుకు వస్తున్నప్పుడు రంగవల్లులకు వచ్చే రూపును చూసి తమను తాము మరచిపోతారు. సంక్రాంతి అంటేనే మహిళలు రంగవల్లుల పండుగగా చెప్పుకుంటారు. సంక్రాంతి పండుగ రోజుల్లో వేసే ముగ్గుల్లో ఏ ఇతర ముగ్గుల్లో లేని విషిష్టతలుంటాయి. వాటిల్లో గొబ్బెమ్మలు, రంగులు, బంతిపూలు, రేగిపండ్లు, నవ ధాన్యాలు, సూర్య చంద్రుల ఆకృతులు, గోవు మహాలక్ష్మి ఆ ముగ్గుల్లో చూడముచ్చటగా ఆకర్షణీయంగా కొలువుదీరుతాయి. కొత్త సంవత్సరం ముగ్గుల్లో కనిపించే సంవత్సర సంఖ్యను తెలిపే అక్షరాల ఆకృతి అందమైన రంగులతో అందరిని ముగ్దుల్ని చేస్తుంది. ముగ్గులో కనిపించే వివిధ డిజైన్లన్నీ ప్రకృతి నుంచి వచ్చినవే. దీన్లో పూలు, పక్షులు, జంతువులు ఇవే గాక వారికొచ్చిన తలంపులన్నీ చుక్కల్లో పెట్టగల సమర్థులు స్త్రీలు. సంక్రాంతి రథం ముగ్గును పూర్వకాలంలో అధికంగా వేసేవారు. పెళ్లి ముగ్గులు వధూవరుల ఐక్యతకు సూచికగా ఉంటాయి. వధూవరులకు పెళ్లి సమయంలో వారి పీటల కింద వేసే ముగ్గులను పీట పట్టి అంటారు. దీన్లో ఇంద్ర ధనుస్సు, మయూరాలు, మన్మథుడి ఆయుధం, చెరుకు విల్లు కొలువు దీరుతాయి. ద్రావిడులు చుక్కలతో, ఆర్యులు గీతలతో ముగ్గులు వేసేవారు. ప్రస్తుతం మహిళలు శంఖం, చక్రం ముగ్గులు ఎక్కువగా వేస్తున్నారు. పద్మం, సంపెంగ ముగ్గులు తక్కువగా వేస్తున్నారు.

ఎక్కడ వేయాలి..

ముగ్గులను సంప్రదాయబద్ధంగా ఇంటి గుమ్మం ముందు నేలను శుభ్రం చేసి కళ్లాపి చల్లి సుద్ద పిండితో వేస్తారు. పురాణాల్లో అయితే వధూ వరులు కూర్చునే ప్రతి చోటా ఓ చిన్న ముగ్గయినా వేయాలని ఉండేదని పురోహితులు చెప్తున్నారు. ఇంటి ముందు కొలువుదీరిన రంగవల్లులు, వివిధ ఆకృతులు చుక్కలతో ఆకాశంలో ఉన్న నక్షత్ర మండలిని తలపిస్తాయి. ముగ్గున్న ఇంట్లోకి వెళితే ప్రశాంతత అని పిస్తదని భావిస్తారట. ముగ్గులు వికాస జీవితానికి ప్రతీకలుగా చెప్పుకుంటారు. ముగ్గులు వేయాలంటే బుర్రను వాడాల్సిందేనని చెప్తారు. శభకార్యం జరిగే ఆవరణం ముందు, ధాన్య రాశులన్న గాదె ముందు, పొయ్యి వెలిగించే చోట, విస్తరాయి ముందు, విస్తళ్ల ముందు, దేవుడి గదిలోనూ చిన్న చిన్న ఆకృతుల్లోనైనా ముగ్గు వేసుకోవాలని పురణాలు చెప్తున్నాయి.

బహుళ ప్రయోజనాలు

ముగ్గు నమ్మకాలపై పురణాల్లో పలు గాథలు ఉన్నాయని పురోహితులు చెప్తున్నారు. మనం ఆచరించే ఏ ఆచారమూ మూఢనమ్మకం కాదు. మన ఆచార, సంప్రదాయాలన్నీ అనేకానేక అర్థాలు, పరమార్థాలు ఉన్నాయి. ముగ్గు వెనుక పలు పరమార్థాలే కాదు బహుళ ప్రయోజనాలున్నాయి. ఇళ్ల ముంగిళ్లలో కల్లాపి చల్లి, గుల్ల సున్నంతో ముగ్గులేయడం క్రిమికీటకాల సంహారానికి తోడ్పడుతుంది. ఆవుపేడతో కల్లాపి రోగనిరోధకశక్తి పెంపొందించడానికి తోడ్పడుతుంది. వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న లేదా చూసిన ముగ్గులు గుర్తుకు తెచ్చుకుంటూ వేయడం వలన ధారణశక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఇరుగు పొరుగు ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల వారి మధ్య స్నేహం పెంపొందుతుంది.





సందర్భానికో ముగ్గు....
ముగ్గు శాస్త్రం ప్రకారం ముగ్గుల తీరు సందర్భానికో రకంగా ఉంటుంది.

ముగ్గు రకం.. అది వేసే సందర్భాలు

1. పీటముగ్గు....నూతన వధూవరులు భోజనం చేసే ప్రాంతం
2. గొబ్బెమ్మ ముగ్గు..... సంక్రాంతి పండుగ రోజు
3. అష్టలింగ ముగ్గు....... ఆలయ ముంగిళ్లలో..
4. రథంతో కూడిన ముగ్గులు...... అన్ని పండుగ రోజుల్లో
5. శ్రీ చక్ర ముగ్గులు.. అమ్మ వారి ఆలయాల్లో
6. సర్ప ముగ్గులు.. నాగుల చవితి, నాగుల పంచమి రోజు
7. నక్షత్రాల లాంటి ముగ్గులు.. గృహప్రవేశ సమయంలో గోడలకు వేసే ముగ్గు.

రాష్ట్రం - ముగ్గును పిలిచే పేరు

కేరళ	– పువిదల్ లేదా కోలం
తమిళనాడు	– కోలం
కర్ణాటక	– రంగోలి
మహారాష్ట్ర	– సంస్కార్ భారతి
రాజస్థాన్	– మందన
ఉత్తర ప్రదేశ్	– చౌక్ పూర్ణ
బెంగాల్	– అల్పన
ఛత్తీస్‌ఘడ్	– చోక్ పూర్ణం
బీహార్	– అరిపాన్
గుజరాత్	– సాధియా
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్	– ముగ్గులు, రంగవల్లులు

ముగ్గు చూడు.. మగువ మనసు చూడు..

నువ్వెంటో తెలుసుకోవాలంటే నీ దోస్తులను చూస్తే తెలుస్తుది అని అన్నాడు ఓ మహానుభావుడు. ముగ్గు శాస్త్రం ఏమి చెబుతుందంటే ముగ్గు శైలి చూసి మగువ మనసు తెలుసుకోవచ్చని ఘంటాపథంగా చెబుతుంది. ముగ్గు వేసే తీరులోనే మగువ మనసు అంచనా వేయవచ్చనేదే దీని సారాంశం. ముగ్గుల్లో గీసే గీతలు మన మనసు తాలుకూ ప్రతిబింబాలట!

ముగ్గు వేసే తీరు – అతివల మనస్థత్వం

- ముగ్గులో సన్న గీతలు గీస్తే... పొదుపురులని, అందానికి ప్రాధాన్యం ఇచ్చేవారని అర్థం
- లావు గీతలు గీస్తే – నిష్కల్మషంగా వ్యవహరిస్తారు
- లతలు, పద్మాలు, జంతువులు వేస్తే – ప్రకృతి ప్రేమికులని, హాస్యచరితులు
- చంద్రుడు, సూర్యుడు తామర పువ్వులు వేస్తే – సంప్రదామ బద్దులని, ఖగోళ శాస్త్ర ప్రేమికులు
- లతలు, తీగలు వేస్తే – సున్నిత స్వభావం ఉన్నవారు
- ముగ్గులో ధాన్యాలు వేస్తే – పంటల విలువ, ఆరోగ్య విలువలు తెలిసిన వారు
- ముగ్గులో అంకెలు వేస్తే – మార్పును ఆహ్వానించేవారని, డబ్బును ఖర్చు చేయడంలో జాగ్రత్తగా వ్యవహరిస్తారని అర్థం

ముగ్గులు.. మహలక్ష్మితో సమానం



నాకు ఖాళీ సమయం దొరికితే ముగ్గులపై ఓ పట్టు పడుతా. కొత్తకొత్తగా వేయడానికి ప్రయత్నిస్తా. ముగ్గులు మహాలక్ష్మీతో సమానం. ఇవి దైవ భక్తికి ప్రతీకలు. ఇంటిల్లి పాదికి క్షేమం, శుభకరం ముగ్గులు, ఆధునిక యుగంలో అపార్ట్‌మెంట్ గదుల్లో నివాసాలు ఉండాల్సి వస్తుంది. కనీసం కొత్త సంవత్సరం, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని మహిళలు ముగ్గులు వేయాలి. ఇది మన సంప్రదాయ ఆచారాల్లో ఓ ప్రధాన భాగం.


– వనమా ద్రాక్షాయిని, అధ్యాపకురాలు, సూర్యాపేట

ముగ్గులు.. మన సంస్కృతి.. విధిగా పాటిద్దాం



ముగ్గులేయడం మన సంస్కృతి. దీన్ని మనం విధిగా పాటిద్దాం. మన ప్రకృతిని, దాని విశిష్టతలను, మన సంప్రదాయాలను ముగ్గులు తెలుపుతాయి. ముగ్గులేయడం మహిళలకు ఇష్టమైన వ్యాపకం. దీన్లో బోలెడన్ని రకాలుంటాయి. చూస్తే వచ్చేవి కొన్ని ఉంటే, చెప్తే వచ్చేవి కొన్ని ఉంటాయి. అంతేగాక సొంత ఆలోచనలతో కూడా కొత్తవి సృష్టిచవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే రంగవల్లుల్ని తీర్చిదిద్దడంలో మహిళల సృజనాత్మకత బయటపడుతుంది. జీషాపింగ్ మహల్ సహకారంతో ప్రతి యేటా పట్టణంలోని పలు సంస్థలు నిర్వహిస్తున్న పోటీలకు చక్కటి బహుమతులు అందజేస్తారు.

– గండూరి పావని, కౌన్సిలర్, సూర్యాపేట

















చిలుకా క్షేమమా..!

చిలుకమ్మా చిటికేయంగా.. రామ్మా చిలుకమ్మ.. పచ్చని చిలుకలు తోడుంటే.. పాటల చరణాలు గుర్తుకొస్తున్నాయి కదూ.. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గాంధీపార్కులోని ఓ చెట్టుపై రామ చిలుకలు సాయంకాలం వేళ ఇలా సందడి చేస్తూ చూపరులను ఆకట్టుకున్నాయి.

– ఫొటోలు : పి.సైదిరెడ్డి, ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital projection & Dolby atmos sound System
11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మీ కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
రాఘువేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
రాఘువేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM
జ్యోతి - ఐడిపి బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00
వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00
శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

చౌటుప్పల్

ntnews.com ntyadadri.com

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం : నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం గుజ్జ గ్రామానికి చెందిన బంగారు పాపమ్మకు రూ.16వేలు, ఎర్ర నర్సింహకు రూ.12 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు వేల మంది ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్నారన్నారు. కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచకొండ రాజు, టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి కడ్తాల కృష్ణ, కార్యదర్శి బంగారు వెంకటేశం, ఏర్పుల సైదులు, బాబు, నవీన్ పాల్గొన్నారు.

స్వచ్ఛ పంచాయతీ కోసం ప్రజలు సహకరించాలి

మోత్కూరు : స్వచ్ఛ పంచాయతీగా మోత్కూరును తీర్చిద్దిదడానికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ బయ్యని పిచ్చయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గ్రామజ్యోతి ఫంక్షనల్ కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని తెలిపారు.స్వచ్ఛభారత్, అంటువ్యాధుల నివారణ, పశు పోషణ వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంల ఈవోపీఆర్డీ సుజాత, పంచాయతీ కార్యదర్శి వై.లింగారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కెట్ సమాచారం

కూరగాయల ధరలు
కిలోకి

టమాట ₹10	ఆలుగడ్డ ₹ 20
వంకాయ ₹ 15	చిక్కుడు ₹ 40
బెండకాయ ₹30	క్యారెట్ ₹ 50
పచ్చిమిర్చి ₹ 30	కీరదోస ₹ 30
కాకరకాయ ₹25	బీట్‌రూట్ ₹30
దొండకాయ ₹25	క్యాప్సికం ₹40
గోకర ₹ 35	ఉల్లిగడ్డ ₹ 40
క్యాబేజి ₹ 35	బీరకాయ ₹30
దోసకాయ ₹20	చామగడ్డ ₹40

చేపల ధరలు	నాటుకోడి ₹ 250
బొచ్చె₹ 120	**గుడ్లు**
కొర్రమీను ₹ 350	గుడ్డు ₹ 4.43
రవ్వ ₹120	డజన్‌కు ₹53.16
చికెన్	**మటన్**
లైవ్ కోడి ₹110	మేక ₹400
డ్రెస్డ్ చికెన్ ₹160	పొట్టేల్ ₹450
స్కిన్‌లెస్ ₹187	బోటి ₹200

గ్యాస్ పంపిణీ

ఇండేన్‌గ్యాస్: మండలకేంద్రం, చిన్నకొండూర్, పెద్దకొండూర్, మందోళ్లగూడెం, కుంట్లగూడెం,నేలపట్ల, జైకేసారం, ఎస్.లింగోటం, లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, ఆరెగూడెం, గుండ్లబావి గ్రామాల్లో రెండు రోజుల కింద బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు శుక్రవారం సిలిండర్ సరఫరా చేస్తారు. **- ఆన్‌లైన్ బుకింగ్ నెం.9848824365**

భారత్‌గ్యాస్ : మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం)మండలాల్లో 1వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి ఏజెన్సీవారు శుక్రవారం సిలిండర్లు సరఫరా చేస్తారు. **- ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789,**
- ల్యాండ్ లైన్ నెం. 08694-287267.

సినిమాలు

అంజిరెడ్డి (చౌటుప్పల్): 2 కంట్రీస్
శ్రీనివాస (చౌటుప్పల్): ఎంసీఏ మిడిల్ క్లాస్ అబ్బాయ్

-చౌటుప్పల్‌రూరల్/మోత్కూరు

అయ్యప్పమాలధారులకు అన్నదానం

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్పమాలధారులకు గురువారం పట్టణానికి చెందిన వీరమళ్ల యాదయ్య , అరుణ దంపతులు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతన వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని దైవారాధనకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, మునుకుంట్ల పద్మసత్యనారాయణ, ఊడుగు రమేశ్ గౌడ్, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్,వెంకటేశ్‌గౌడ్, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఆలయ అభివృద్ధి కమిటీ ఐర్మన్ గుండగోని రామంద్రుగౌడ్ అయ్యప్ప స్వాములకు గురువారం అన్నదానం నిర్వహించారు.అంతకు ముందు ఆలయంలో అయ్యప్పస్వాములు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, ఉపసర్పంచ్ గనగాని నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి వై.లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు లింగయ్య, శ్రీను, తొట్ల యాదగిరి, బుర్ర జహంగీర్, బాలకృష్ణ, అయ్యప్ప గురుస్వాములు అన్నందాసు రామలింగం, పులకరం అబ్బయ్య, శ్రీను, పాండు, కృష్ణ భాస్కర్‌లు పాల్గొన్నారు.



మాలధారులకు అన్నదానం చేస్తున్న యాదయ్య



మోత్కూరులో...

ఆరుతడి పంటలతో నీటివినియోగం తగ్గించవచ్చు

చౌటుప్పల్ రూరల్ : ఆరుతడి పంటలసాగుతో నీటి వినియోగ వాడకం తగ్గించవచ్చని ఏవో అనురాధ అన్నారు. గురువారం మండలపరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామంలో పీఎంకేఎస్‌వై పథకంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్న పందిళ్లసాగును రైతులకు ఆమె వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.మంతినాయక్, ఎంపీటీసీ కొండ యాదగిరి, ఉపసర్పంచ్ తాళ్ల యాదగిరి గౌడ్, ఈఏవో పి.వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి రామలింగం, గ్రామ రైతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏవో

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ ప్రశాంత్ అన్నారు. గురువారం బాలింత మమతకు కేసీఆర్ కిట్టును పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది భువనగిరి సత్యనారాయణ, కోట రాజు, ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.



మమతకు కేసీఆర్ కిట్టును పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రశాంత్

సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి

రామన్నపేట:రోగులకు సకాలంలో వైద్యం అందేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని టీఆర్‌ఎస్వీ నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రోగులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దవాఖాన ఆవరణలో నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్‌ల పాత బకాయిలను చెల్లించి దవాఖాన అభివృద్ధికి సహకరించాలని, రోగులకు అందుబాటులో 108 అంబులెన్స్ సేవలను ఉన్నతాధికారుల దృష్టి సారించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు జెట్టి శివ ప్రసాద్, చిన్నపాక రమేశ్, ఉపేందర్, నరేశ్, సాయి కుమార్, పృథ్వీ రాజ్, ప్రవీణ్, భరత్, రాకేశ్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతన్న సైదులు

రాష్ట్రీయ బాలల స్వస్తీయ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

అడ్డగూడూరు:మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ బాలల స్వస్తీయ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రామన్నపేట వైద్య సిబ్బంది డాక్టర్ దీపక్ గురువారం 20 మందికి దంత,కంటి ,చెవి మానసిక వైద్య పరీక్షలను చేసి వారికి తగిన మందులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



చిన్నారులను పరీక్షిస్తున్న డాక్టర్లు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడికి సన్మానం



ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు విద్యాసాగర్‌కు పూలబొకే అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్‌నాథ్

మోత్కూరు : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన బోయిళ్ల విద్యాసాగర్‌కు మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆయనను కలిసి పూల బొకేను అందజేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేయడం వల్లనే సీఎం కేసీఆర్ గుర్తించారన్నారు. రాష్ట్ర విద్యుత్, ఎస్సీ సంక్షేమ శాఖల మంత్రి జి.జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌ల సహకారాన్ని కొనియాడారు. మరింతగా ప్రజలకు చేరువై పని చేయాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ సూర్యాపేట జిల్లా కో ఆర్డినేటర్ కల్లేట్లపల్లి శోభన్‌బాబు, నాయకులు బాలెంల సైదులు, దాసరి తిరుమలేశ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు



సమావేశంలో పాల్గొన్న హెచ్ఎండీఏ ప్లానింగ్ ఆఫీసర్ గంగాధర్

చౌటుప్పల్, నమస్తేతెలంగాణ : మండల వ్యాప్తంగా వెలిసిన అక్రమ నిర్మాణాలు, వెంచర్లు, ఫంక్షన్‌హాల్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్ఎండీఏ ప్లానింగ్ ఆఫీసర్ గంగాధర్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చౌటుప్పల్ హెచ్ఎండీఏ పరిధిలో ఉందని, ఇక్కడ జీ ప్లస్ టూ నిర్మాణాలు చేపట్టాల్సి వస్తే ఖచ్చితంగా హెచ్ఎండీఏ అనుమతి తీసుకోవాలన్నారు. మండలవ్యాప్తంగా హెచ్ఎండీఏ అనుమతి పొందకుండా 65 అక్రమ నిర్మాణాలు, 165 వెంచర్లు, పదులసంఖ్యలో ఫంక్షన్‌హాల్‌లు ఉన్నట్టుగా గుర్తించామన్నారు. వారందరికీ నోటీసులు జారీచేస్తామని తెలిపారు. వారు వారంలోపు సరైన వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో అక్రమంగా గుర్తించిన వాటిని తొలగిస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎండీఏ ప్లానింగ్ అధికారి అశ్వినియాదవ్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ మజీద్, రహీం పాల్గొన్నారు.

ఆయుత ధర్మదీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

రామన్నపేట: మండల వనరుల కేంద్రంలో గురువారం తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయుత ధర్మదీక్షకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. పెన్షన్ భిక్ష కాదని ప్రభుత్వానికి ఉద్యోగి నిస్వార్థంగా, నిజాయితీగా 35 ఏండ్ల పాటు తన సేవలను అందించనందుకు గాను ప్రతిఫలంగా ఇచ్చే బహుమతి అని యూనియన్ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి చింతల రాకేశ్ భవాని అన్నారు. పాత పెన్షన్ సాధనయే లక్ష్యంగా దీక్ష జరుగుతుందని, జిల్లాలోని అన్ని మండలాల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో దీక్షకు తరలి వచ్చి దీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సోమనాథ్, భద్రయ్య, మణి, రాములు, సురేశ్ పాల్గొన్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న యూనియన్ మండల నాయకులు

6న మండల సర్వ సభ్య సమావేశం

మోత్కూరు: మండల సర్వసభ్యసమావేశం ఈ నెల 6న జరగనుందని ఎంపీడీవో కె.వెంకట్‌నర్సయ్య తెలిపారు. గురవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరుగనున్న సమావేశానికి మోత్కూరు ఉమ్మడి మండల పరిధిలోని మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట: పీఆర్‌టీయూటీఎస్ 2018 సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం రాజాపేట ఎంఈవో కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూటీఎస్ మండలాధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు విష్ణు, మహేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రవీందర్‌నాయక్, చంద్రశేఖర్‌శర్మ, విశ్వరూపం, సుబ్బరాజు, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, స్వప్న, విజయ, నాగేశ్వరావు, అంబేద్కర్, బల్ల ఆశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి అప్రజాస్వామికం



నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

ఆలేరు రూరల్: మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో దళితుల విజయయాత్రపై జరిగిన దాడి అప్రజాస్వామికమని దళిత సంఘాల నాయకులు ఆరోపించారు. ఆలేరులోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోరేగావ్‌లో దాడి చేసిన మతతత్వవాదులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, పూలే అంబేద్కర్ జాతర, సీపీయూఎస్‌ఐ నాయకులు రామన్, సాయిబాబా, కుమార్, వెంకటేష్, తిరుపతి, దేవయ్య, మహేశ్, నరేశ్, నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం చెల్లించాకే సర్వే చేపట్టాలి

తుర్కపల్లి: గంధమల్ల రిజర్వాయర్‌లో భూములు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం చెల్లించాకే భూ సర్వే పనులు చేపట్టాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు న్యాయం చేసిన అనంతరమే రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే తుర్కపల్లి నుంచి యాదగిరిగుట్ట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పెంటయ్య, నాయకులు లక్ష్మీనారాయణ, రాములు, సైదయ్య, కనకయ్య, బాలరాజు, రమేశ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

రాజాపేట: మతం మారినా దళితులుగా ధ్రువీకరణ పత్రాలు పొందుతున్న వారిపై విచారణ జరిపించి ప్రభుత్వ పథకాలల్లో నిజమైన దళితులకు న్యాయం చేయాలని దళిత సంఘాల నాయకులు గురువారం తహసీల్దార్ రాంమ్మూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత లేకున్నా దళితలకు అందే ప్రయోజనాలు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దళిత నాయకులు గుర్రం నర్సింహులు, రాంగళ్ల శ్రీనివాస్, కోయ ఉపేందర్, చిన్న, దాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

మోటకొండూర్: మండల కేంద్రంలో శ్రీరామలింగేశ్వరాలయం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. అయ్యప్ప మండల దీక్ష ఆచరించిన మాలధారులు గురువారం ఇరుముడితో శబరికి తరలివెళ్లారు. మోహన్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో మెట్లపూజ, శివుడికి అభిషేకం నిర్వహించిన స్వాములు ఇరుముడి ధరించి శబరికి బయలు దేరారు. పూజలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.



శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

స్వచ్ఛ పట్టణాలు

- నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికి ఓడీఎఫ్ గుర్తింపు
- స్వచ్ఛ భారత్ మిషన్‌లో నూరు శాతం మరుగుదొడ్లు పూర్తి
- ప్రతి పట్టణంలో అవసరాల తగ్గట్టు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం
- దేవరకొండలోనూ ఇప్పటికే 100శాతం పూర్తయిన నిర్మాణం
- ఉమ్మడి జిల్లా పట్టణాలన్నీ బహిరంగ మల విసర్జన రహితాలే
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పురపాలికల్లో స్వచ్ఛత

నల్లగొండ ప్రధాన ప్రతినిధి, నమస్తే తెలంగాణ: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పట్టణాలు ముందున్నాయి. వందకు వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత దేశంగా మార్చే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్(ఎస్బీఎమ్)లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేశాయి. ఉమ్మడి జిల్లాలో నల్లగొండ, సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడ, కోదాడ మున్సిపాలిటీలతో పాటు హుజూర్‌నగర్, దేవరకొండ నగర పంచాయతీలున్నాయి. ఈ ఏడు పట్టణాల్లోనూ స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వచ్చిన ప్రతి అర్హులైన దరఖాస్తుదారుడికీ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఈ నేపథ్యంలోనే తాజాగా ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరి పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్ (బహిరంగ మల విసర్జన రహిత ప్రాంతం) హోదా ప్రకటించింది. 2016లోనే సూర్యాపేట మున్సిపాలిటీ, హుజూర్‌నగర్ నగర పంచాయతీలకు ఈ గౌరవం దక్కింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.12వేలను ప్రభుత్వం ఖర్చు చేయగా.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉంది. మున్సిపాలిటీలకు సంబంధం లేకుండా ప్రైవేటు సంస్థలకు కాంట్రాక్టు అప్పగించి వీటి నిర్మాణాలు పూర్తి చేశారు. కొన్ని పట్టణాల్లో గతంలోనే నిర్మించిన టాయిలెట్లకు ప్రధాన మురుగునీటి వ్యవస్థలతో సంబంధాలు లేకపోవడంతో వాటి పునరుద్ధరణ కోసం ఒక్కో టాయిలెట్‌కు రూ.7వేలు వెచ్చించారు.

ఏడు పట్టణాల్లో వందశాతం మరుగుదొడ్లు పూర్తి

2016 జూన్‌లోనే ఓడీఎఫ్ ప్రకటన పొందిన సూర్యాపేట మున్సిపాలిటీలో 1867మంది అర్హుల్లో అందరికీ అం తకుముందే మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది. ఇవేకాకుండా పట్టణంలో ప్రస్తుతం 6 పబ్లిక్ టాయిలెట్లు, 7 పీపీటీ మూత్రశాలలు, కొత్త బస్టాండ్ వద్ద మరో షీ టాయిలెట్‌ను పబ్లిక్ కోసం కట్టించారు. 20వార్డులున్న హుజూర్‌నగర్ నగర పంచాయతీని 2016 సెప్టెంబర్ 28న కేంద్ర ప్రభుత్వం ఓడీఎఫ్‌గా ప్రకటించింది. ఇక్కడ 2195 దరఖాస్తులు చేసుకోగా అర్హత సాధించిన 2058టాయిలెట్ల నిర్మాణంతోపాటు రెండు పబ్లిక్ టాయిలెట్లు సైతం పూర్తి చేశారు. భువనగిరి మున్సిపాలిటీలో 957కు 957.. 30 వార్డులున్న కోదాడ మున్సిపాలిటీలో 2248కి 2248 నిర్మాణాలు ఇటీవల పూర్తయ్యాయి. కోదాడలో 5 పబ్లిక్ టాయిలెట్లు సైతం నిర్మించారు. నల్లగొండ పట్టణంలో 6616 మంది దరఖాస్తులు చేసుకోగా.. 4521 అర్హులుగా తేల్చి మంజూరు చేశారు. వాటిని 100 శాతం పూర్తి చేశారు. 9 పబ్లిక్ టాయిలెట్లు నిర్మించారు. మిర్యాలగూడలో 3331 దరఖాస్తులకు 1231 తిరస్కరించి మిగిలిన 2080 నిర్మాణాలతోపాటు ఒక్క షీ టాయిలెట్ ప్రత్యేకంగా ఇటీవల పూర్తి చేశారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకులపైన మున్సిపాలిటీల దృష్టి

గతంలోనే సూర్యాపేట, హుజూర్‌నగర్ పట్టణాల్లో తనిఖీలు నిర్వహించిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూసీఐ).. 2016లోనే ఓడీఎఫ్‌గా ప్రకటించింది. తాజాగా నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ, భువనగిరికీ ఆ హోదా దక్కింది. 20వార్డులు కలిగిన దేవరకొండ నగర పంచాయతీలోనూ మొత్తం 1343మంది వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం దరఖాస్తులు పెట్టుకోగా 271 తిరస్కరించారు. 1072 మంజూరు చేసి వాటన్నింటినీ ఇటీవలే పూర్తి చేశారు. ప్రస్తుతం దేవరకొండలో పబ్లిక్ టాయిలెట్లు 4 ఉన్నాయి. క్యూసీఐ బృందం తనిఖీలు కొనసాగుతున్నాయి. త్వరలోనే దేవరకొండకు సైతం ఓడీఎఫ్ ప్రకటన రావడం ఖాయంగా కనిపిస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయడంతోపాటు వాటిని పరిశుభ్రంగా నిర్వహిస్తు న్న తీరును సైతం పరిశీలిస్తున్న కేంద్రం ప్రతిఏటా ర్యాంకులు ప్రకటిసుంది. మొత్తం 4200 మార్కులు ఉన్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఓడీఎఫ్ పట్టణాలకు 420 మార్కులు కలవనున్నాయి. పట్టణవాసుల ఓటింగ్‌తో కలిపి వచ్చిన మార్కుల ఆధారంగా ర్యాంకులు ప్రకటిస్తారు.

తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు
కేంద్రం చేయూతనివ్వాలి

- దాతరుపల్లిలో 100 ఎకరాల్లో ప్లాస్టిక్ పరిశ్రమల క్లస్టర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వండి
- ఫ్లోరైడ్ రీసర్చ్ సెంటర్ పనులు వెంటనే ప్రారంభించండి
- కేంద్ర మంత్రి సురేష్‌ప్రభుకు ఎంపీ బూర నర్సయ్యగౌడ్ వినతి



తాగునీటి విభాగం జాతీయ వ్యవహారాల శాఖ కార్యదర్శి పరమేశ్వరన్ అయ్యర్‌ను కలిసిన ఎంపీ డాక్టర్ బూర

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తే తెలంగాణ: తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటుకు కేంద్రం చేయూతనివ్వాలని భువనగిరి పార్లమెంటు సభ్యుడు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేష్‌ప్రభును కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం ఆయన ఢిల్లీలో వాణిజ్య శాఖ మంత్రి సురేష్‌ప్రభును కలిసిన ఆయన తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. జిల్లాలో 100 ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ స్కీం ద్వారా ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన విషయాన్ని గుర్తుచేశారు. యాదాద్రిని ప్రపంచ ఆధ్యాత్మిక క్షేత్రంగా సీఎం కేసీఆర్ తయారు చేస్తున్నారని దానికి దగ్గరలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని వివరించారు. హైదరాబాద్ ప్లాస్టిక్ ఇండస్ట్రీస్, టీఎస్ఐసీ కూడా ఇందుకు సహకరిస్తాయని తెలిపారు. దీనిపై మంత్రి సురేష్‌ప్రభు స్పందిస్తూ క్లస్టర్ ఏర్పాటు విషయంలో కొత్త నిబంధనలు రూపొందించామని.. అవి ఫైనల్ కాగానే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. నూతన మార్గదర్శకాలు వచ్చాక ప్లాస్టిక్ ఇండస్ట్రీస్ క్లస్టర్‌ను తెలంగాణకే కేటాయించాలని ఎంపీ బూర కోరారు. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తెలంగాణకు పరిశ్రమల ఏర్పాటు విషయంలో సహకరించాలని విజ్ఞప్తి చేయగా అన్ని విధాలుగా సహకరిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ పనులు వెంటనే ప్రారంభించాలి...

చౌటుప్పల్‌లో ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ పనులు వెంటనే ప్రారంభించాలని భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ తాగునీటి విభాగం జాతీయ వ్యవహారాల శాఖ కార్యదర్శి పరమేశ్వరన్ అయ్యర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. రెండు సంవత్సరాల కిందటే జిల్లాలోని చౌటుప్పల్‌లో ఫ్లోరైడ్ రీసర్చ్ సెంటర్ ఏర్పాటు కోసం ఐదెకరాల స్థలాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరించడానికి తయారుగా ఉన్నా నేటికి పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. ఫ్లోరైడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు వల్ల ఎంతో మేలు కలుగుతుందని ఆయనకు వివరించారు. దేశంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతంగా చౌటుప్పల్, మునుగోడు ప్రాంతాలు ఉన్నాయని ప్రజలు 20 ఏండ్లకే 60 ఏండ్ల వృద్ధులుగా మారి అనేక రోగాల భారిన పడుతున్నారని చెప్పారు. రీసర్చ్ సెంటర్ ఏర్పాటుపై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

శిక్షణా తరగతులను విజయవంతం చేయండి

ఆత్మకూరు(ఎం): టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్‌లో నిర్వహించే ఉమ్మడి రాష్ట్రాల రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కూరెళ్ల రమేశ్, మండల అధ్యక్షుడు కుమ్మరికుంట్ల గణేశ్ కోరారు. రాజకీయ శిక్షణ తరగతుల వాల్‌పోస్టర్లను గురువారం వారు మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణా తరగతులకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి ముఖ్య నాయకులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, పరుశరాములు, నర్సింహ, వెంకన్న, శ్రీధర్, శంకర్, దశరథ, వెంకటయ్య, గణేశ్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఫ్యాన్లు విరాళం

రాజాపేట: టీఆర్ఎస్ అధికార ప్రతినిధి సందిల భాస్కర్‌గౌడ్ గురువారం రాజాపేట గ్రంథాలయానికి రెండు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లను బహూకరించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకుడు రుకోధర్ మాట్లాడుతూ గ్రంథాలయాభివృద్ధికి దాతలు ముందుకురావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గుర్రం నర్సింహులు, రాజు, పాండవుల భిక్షపతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాన్లు బహూకరిస్తున్న భాస్కర్‌గౌడ్

చాకలి పోరుగర్జన విజయవంతం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న రత్నపురం పద్మ

భువనగిరి టౌన్ : హైదరాబాద్‌లో ఈ నెల 7న జరిగే చాకలి పోరుగర్జన బహిరంగసభను విజయవంతం చేయాలని రాష్ట్ర రజక సంఘం మహిళా అధ్యక్షురాలు రత్నపురం పద్మ అన్నారు. పట్టణంలో గురువారం చాకలి పోరుగర్జన బహిరంగసభ కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈ బహిరంగసభకు ప్రతిపక్ష నాయకులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తమ్మినేని వీరభద్రం, కె.లక్ష్మణ్, చాడ వెంకట్‌రెడ్డి, అఖిల భారత రజక సంఘం అధ్యక్షుడు శ్యాంరజక్ తదితరులు హాజరుకానున్నారని చెప్పారు. సభకు రజకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిగొండ రాములు, నగేష్, ఆర్.శ్రీశైలం, నాయిని శ్రీనివాస్, చల్లగురుగుల రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి

లలితకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరామర్శ



లలితతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిరూరల్ : మండలంలోని పెంచికల్‌పహాడ్ గ్రామానికి చెందిన సిలువేరు లలిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ధరావత్ పంతులునాయక్, వైస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, డివిజన్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అబ్బగాని వెంకట్‌గౌడ్, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సిలువేరు యేసు, సింగిరెడ్డి నర్సిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, సర్పంచ్ చింతల మంజుల, ఎంపీటీసీలు కానూరి నిర్మల, టీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీపీ వెంకటేశ్‌యాదవ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి ఉమామాధవరెడ్డి



ఎంపీపీ వెంకటేశ్‌యాదవ్‌తో మాట్లాడుతున్న ఉమామాధవరెడ్డి

భువనగిరిరూరల్ : మండలంలోని పగిడిపల్లికి చెందిన భువనగిరి ఎంపీపీ తోటకూరి వెంకటేశ్‌యాదవ్‌ను మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి గురువారం పరామర్శించారు. అతని ఇల్లు ఇటీవల షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధం కావడానికి గల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఆమె వెంట వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్‌గౌడ్, టీఆర్‌ఎస్ నాయకులు గడ్డం బాల్‌రెడ్డి, కట్కూరి జంగయ్యగౌడ్, నాగెల్లి సత్యనారాయణగౌడ్, ఢీకొండ బలరాం, కంబాలపల్లి భిక్షపతి, బబ్బూరి పోశెట్టిగౌడ్, నాగపురి కృష్ణ, గులాం రసూల్, రత్నపురం పద్మ, గండికోట వెంకటరమణ, వరికుప్పల మల్లేశం, సుదగాని మహేందర్‌గౌడ్ తదితరులున్నారు.

ఎంపీడీవో శ్రీవాణికి నాయకుల శుభాకాంక్షలు



బీబీనగర్ : బీబీనగర్ ఎంపీడీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీవాణిని టీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి పంజాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు టీఆర్‌ఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంచాల రవికుమార్, నాయకులు బెజ్జం శ్రీనివాస్, మంగ అశోక్, శేఖర్‌రెడ్డి, మంచాల కుమార్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బీబీనగర్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మండల కేంద్రంలో ఎంపీపీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి పింగళ్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, పీఆర్‌టీయూ నాయకులు కుమారస్వామి, రవీందర్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి



బోరును ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్

ప్రజల శ్రేయస్సే ఎమ్మెల్యే పైళ్ల ధ్యేయం

భువనగిరి టౌన్ : నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే భువనగిరి శాసనసభ్యుడు పైళ్ల శేఖర్‌రెడ్డి ధ్యేయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని రెండో వార్డు ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కళాశాల వద్ద బోర్‌వెల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రజా సమస్యలు తెలుసుకుని ఒక వైపు ప్రభుత్వం సహాయంతో మరోకవైపు తన సొంత నిధులతో పరిష్కరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి నక్కల చిరంజీవియాదవ్, కౌన్సిలర్లు ఎ.వి.కిరణ్‌కుమార్, పొలిశెట్టి అనీల్‌కుమార్, వార్డు అధ్యక్షుడు సుధాకర్, నాయకులు సత్యం, సత్యనారాయణ, నర్సింహా, ప్రసాద్, కొట్టెం సురేశ్, గణేశ్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అలసత్వం వీడాలి



విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

భువనగిరి టౌన్ : ఆరోగ్యపై అలసత్వంవీడాలని ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ జయశ్రీ అన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రెడ్డివాడ బీసీ బాలుర వసతిగృహంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ కనబర్చగలుగుతారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్నకృష్ణ, డాక్టర్ శృతిలు విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి లావణ్య, సభ్యులు బండారు జయశ్రీ, డాక్టర్ అనసూయ, దొంత సుమిత్ర, హాస్టల్ ఇన్‌చార్జి ఇమ్మాన్యుయల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రామునిగుండ్ల తండా వాసుల కృతజ్ఞతలు



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న రామునిగుండ్లతండా వాసులు

బీబీనగర్ : దశాబ్దకాలంగా బట్టుగూడెం నుంచి రామునిగుండ్లతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం గిరిజనులు ఎన్నో సార్లు మొరపెట్టుకున్న మోక్షం కలుగలేదు. తెలంగాణ ప్రభుత్వంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఇటీవల బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.91లక్షలను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. దీంతో గ్రామసర్పంచ్ లింగ్యానాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బొక్క జైపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల అశోక్, పంజాల సతీశ్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు రాములునాయక్, ఉమ్లా నాయక్, నాయకులు భిక్షపతి, శ్రీనివాస్, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జాగృతి నేతలు

భువనగిరి టౌన్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రాష్ట్ర కో కన్వీనర్ చందుపట్ల సుజీత్‌రావు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తంగెళ్లపల్లి శ్రీకాంత్, గుజ్జ పవన్, టి.హరికృష్ణ, ఆనంద్, నక్కల చిరంజీవియాదవ్, వల్లపు ప్రవీణ్‌కుమార్‌యాదవ్ తపాల్గొన్నారు. అదే విధంగా గొల్లకుర్మల జేఏసీ జిల్లా కన్వీనర్ గుండెబోయిన అయోధ్య యాదవ్, ఉమ్మడి జిల్లా చైర్మన్, మాజీ అధ్యక్షుడు శామనబోయిన సుధాకర్‌యాదవ్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జాగృతి నాయకులు

మండల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పాటి సుధాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 7న నిర్వహించే భూదాన్‌పోచంపల్లి మండల టీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేద్రంలోని పార్టీ భవనంలో ఆయన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల టీఆర్‌ఎస్‌లో ఇతర పార్టీల నుంచి చేరికలు జరిగిన సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్త, పాత నేతలను సమన్వయం చేయడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మరిన్న చేరికలు ఉంటాయన్నారు. ఎంపీ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆనందం, జెన్నయ్య, బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు వెంకటేశంగౌడ్, శంకరయ్య, నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

భువనగిరి అర్బన్ : బీజేపీ పట్టణ కమిటీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వినాయకచౌరస్తాలో గురువారం కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం.డి.మహమూద్ మాట్లాడుతూ మైనార్టీలను కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నదని విమర్శించారు. ముస్లిం మహిళలకు భద్రత కల్పించే త్రిపుల్ తలాక్ బిల్లును రాజ్యసభలో కాంగ్రెస్ అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్ల నర్సింగ్‌రావు, పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, కోళ్ల భిక్షపతి, సీహెచ్ శ్రీధర్, ఆర్.బలరాం, జనగాం నర్సింహాచారి, చందుపట్ల నర్సింగ్‌రావు, పల్లెపాటి వేణు, నాగెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నువ్వుల నర్సింహ, బెల్లంకొండ ఉపేందర్, ఎదుగని సంతోష్, నర్సింగ్, కళాశికం కృష్ణ, పంచెద్దుల బలరాం, పట్నం శ్రీనివాస్, రావుల సత్తయ్య, నరేశ్‌నాయక్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

- జిల్లాలో ముమ్మరంగా అవగాహన సదస్సులు
- పరంపరాగత్ కృషి వికాస్ యోజన కింద కిట్‌ల పంపిణీ
- ఇప్పటికే ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసిన వ్యవసాయాధికారులు
- 50 ఎకరాలకు ఓ క్లస్టర్ ఏర్పాటు
- ఒక్కో క్లస్టర్‌కు మూడు విడుతల్లో రూ.14.95లక్షలు



సేంద్రియ ఎరువుల తయారీలో కషాయాలను కలిపే విధానాన్ని రైతులకు వివరిస్తున్న ఆర్గానిక్ నిపుణులు నాగరాజు, భువనగిరి ఏవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏడీఏ దేవ్‌సింగ్

యాదాద్రి భువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : రసాయనిక ఎరువులు, పురుగు మందులతో జీవం కోల్పోతున్న భూములను సారవంతం చేసి పర్యావరణంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం అందిస్తున్నాయి. ఇందులో భాగంగా పరంపరాగత్ కృషి వికాస యోజనా(పీకేవీవై) పేరిట పంటల సాగును ప్రోత్సహిస్తున్నాయి. జిల్లాలో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసిన అధికారులు వారికి సేంద్రియ సాగుపై అవగాహన కల్పించనున్నారు. గురువారం భువనగిరి మండలం పెంచికల్‌పహాడ్‌లో రైతులకు సేంద్రియ ఎరువులు తయారు చేసే లైవ్‌డెమోను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్గానిక్ నిపుణుడు నాగరాజు రైతులకు అవగాహన కల్పించారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి హరినాథ్‌బాబులు పరంపరాగత్ కృషి వికాస్ యోజన కిట్ల రైతులకు అందజేశారు. భువనగిరి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 200 మంది రైతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో, మండల కేంద్రాల్లో పరం పరాగత్ కృషి వికాస్ యోజన పథకం ద్వారా రైతులను చైతన్యం చేయడానికి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు. ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులను ఇన్‌చార్జిలుగా నియామకం చేశారు. ఈ పథకం అమలులో భాగంగా ఒక్కో క్లస్టర్‌కు రూ.14.95 లక్షల చొప్పున మూడు విడుతల్లో మంజూరు చేస్తారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులతో భూములు ఏటా సారాన్ని కోల్పోతున్నాయి. వీటి వాడకంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో రైతులు యథేచ్ఛగా రసాయన ఎరువులు, పురుగు మందులను వాడుతున్నారు. నేల, భౌతిక లక్షణాలు, స్వభావం కోల్పోవడంతో పాటు భూమిలో సహజంగా ఉండాల్సిన మెత్తదనం తగ్గిపోతుంది. దీంతో సారవంతమైన నేలలు సౌడుగా మారుతున్నాయి. భూమిలో నివసించే సూక్ష్మజీవులు, వానపాములు నశించడమే కాకుండా రసాయన పదార్థాలు వాడడంతో ప్రజలకు ప్రాణాంతకమైన వ్యాధులు వస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తుల్లో రసాయన అవశేషాలు ఉండడంతో దేశీయ ఉత్పత్తులు, అంతర్జాతీయ మార్కెట్‌లో తిరస్కరణకు గురవుతున్నాయి. భూములను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయానికి చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా సంయుక్తంగా పరంపరాగత్ కృషి వికాస యోజన (పీకేవీవై) పథకంలో భాగంగా సాగును ప్రోత్సహిస్తున్నాయి. ఈ పథకం అమలులో కేంద్రం 60 శాతం నిధులను కేటాయిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాను భరిస్తుంది. ఈ యాసంగి నుంచి సేంద్రియ వ్యవసాయాన్ని అమలు చేసేందుకు వ్యవసాయాధికారులు ఇప్పటికే మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. సేంద్రియ సాగు కోసం ఒక్కో క్లస్టర్‌కు రూ. 14.95 లక్షలను మూడు విడుతల్లో అందజేయనున్నారు.

మూడేండ్ల ప్రణాళికలు...

పీకేవీవై పథకం కింద ఎంపిక చేసిన క్లస్టర్లలో మూడేండ్లపాటు సేంద్రియ సాగును అమలు చేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. ఈ పథకం కింద 50 ఎకరాలకు ఒక క్లస్టర్‌గా పరిగణిస్తారు. మొదటి సంవత్సరం రూ. 7, 06,740, రెండో విడుతలో రూ. 4,98,670, మూడో సంవత్సరం రూ. 2,89,590 చొప్పున మొత్తం రూ.14.95 లక్షలను ఒక్కో క్లస్టర్‌కు మంజూరు చేస్తారు. వీటితో క్లస్టర్ పరిధిలోని ప్రతి రైతుకు రూ. 7, 500 విలువ చేసే ఉత్పాదకాలను ఉచితంగా అందిస్తారు. సేంద్రియ ఎరువును తయారు చేసేందుకు రూ. 5వేల విలువైన పోర్టబుట్ వర్మిబెడ్స్ సరఫరా చేస్తారు. భూమిలో లభ్యమయ్యే నత్రజని, భాస్వరం, పొటాష్ లాంటివి అభివృద్ధి చేసుకునేందుకు బ్యాక్టీరియాను సైతం అందించనున్నారు. పశువుల పేడ, మూత్రం ద్వారా జీవామృతం, బాజామృతం, పంచగవ్య లాంటివి తయారు చేసుకునేందుకు 200 లీటర్ల డ్రమ్ములను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తారు. విత్తనశుద్ధికి గట్లపై చెట్లు పెంచుకునేందుకు కస్టమ్స్ హైరింగ్ సెంటర్‌ల నుంచి వ్యవసాయ పరికరాలు అద్దెకు తెచ్చుకునేందుకు కూడా రైతులకు నిధులు అందజేస్తారు. క్లస్టర్ పరిధిలోని రైతులకు సేంద్రియ వ్యవసాయం జరిగే ప్రాంతాలకు విజ్ఞాన యాత్రలకు తీసుకుపోతారు.

విత్తనాల సేకరణపై అవగాహన

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన రైతులకు మూడు విడుతల్లో శిక్షణ ఇస్తారు. మొదటి దశలో విత్తనాల సేకరణపై అవగాహన కల్పిస్తారు. నర్సరీల ఏర్పాటు, సుడోమోనాస్‌తో విత్తనశుద్ధి ఏలా చేసుకోవాలో ఈ శిక్షణలో తెలియజేస్తారు. రెండోదశలో ఎరువులు, కంపోస్ట్ తయారు చేసుకునే విధానం, గట్లు, చెట్లు పెంచుకునే దానిపై శిక్షణ ఉంటుంది. మూడో దశలో సేంద్రియ ఎరువులు, జీవన పురుగు మందులైన జీవామృతం, జీబామృతం, పంచగవ్య ఎరువుల తయారీ వాడకంపై అవగాహన కల్పిస్తారు.

సేంద్రియ సాగుపై అవగాహన..



రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కల్పిస్తున్నాం. సేంద్రియ ఎరువులు తయారు చేసే విధానాన్ని ప్రత్యేకంగా జిల్లాకు పిలిపించిన ఆర్గానిక్ నిపుణులు నాగరాజుతో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కషాయాలు తయారు చేసే విధానాన్ని భూమిని సిద్ధం చేసే విధానాన్ని తెలియజేస్తున్నాం. పచ్చిరోట్ట, చెరువుమట్టిని తీసుకువచ్చి భూమిని సిద్ధం చేసే చర్యలు రైతులకు వివరిస్తున్నాం. వేపనూనె, నీమ్ కేక్‌లను కలిపి భూమిలోకి కలపడం నేర్పిస్తున్నాం. యథేచ్ఛగా రసాయన ఎరువులు, పురుగు మందులను వాడడంతో భూసారం తగ్గిపోతుంది. జిల్లాలోని రైతులు సేంద్రియ పద్ధతిలో పంటను సాగు చేసేందుకు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. పీకేవీవైలో భాగంగా క్లస్టర్లను ఎంపిక చేశారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులను సాధించవచ్చు.

-హరినాథ్‌బాబు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి

గర్భ సంచిని కాపాడుదాం..


సమాజాన్ని బలపరుద్దాం

- గర్భసంచిని అనవసరంగా తొలగించడం సరికాదు
- ఆరోగ్య సమస్యలపై మహిళలకు అవగాహన కల్పించాలి
- సాధారణ ప్రసవాలనే ప్రోత్సహించాలి
- కలెక్టర్ అనితారామచంద్రన్



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, చిత్రంలో కలెక్టర్ అనితారామచంద్రన్

యాదాద్రిభువనగిరి ప్రతినిధి, నమస్తేతెలంగాణ : వైద్య ఆరోగ్య శాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో మహిళల ఆరోగ్య సమస్యలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. గురువారం భువనగిరి పట్టణ సమీపంలోని డాల్ఫిన్ హోటల్‌లో వైద్య ఆరోగ్య శాఖ లైఫ్ హెల్త్ రీఇన్ఫోర్స్‌మెంట్ గ్రూపు స్వచ్ఛంద సంస్థ సమిష్టి భాగస్వామ్యంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లకు, ఇతర వైద్య సిబ్బందికి ''గర్భ సంచిని కాపాడుదాం.. సమాజాన్ని బలపరుద్దాం''నినాదంతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గర్భ సంచిని అవసరం లేకున్నా తొలగించడం వల్ల మహిళలు అనేక రకాలైన అనారోగ్య సమస్యలకు గురవుతున్నారన్నారు. ఈ విషయంలో మహిళలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందరు కలిసిగట్టుగా వైద్యపరంగా జరిగే అన్యాయాలను అవగాహనతో ఎదిరించాలన్నారు. డాక్టర్లు కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా గ్రామాల్లో హెల్త్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని తెలిపారు. కాన్పుల విషయంలో కూడా అనవసరమైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం వల్ల వైద్యపరమైన సమస్యలు మహిళలు చిన్న వయస్సు నుచే ఎదుర్కోవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంతవరకు సాధారణ ప్రసవాలను మాత్రమే ప్రోత్సహించాలన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ వైద్యాధికారులైన కమర్షియల్ ఆలోచనలు మానుకుని శస్త్రచికిత్సలకు పాల్పడకుండా సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరమైన శస్త్రచికిత్సలకు పాల్పడినచో ప్రభుత్వపరంగా తగు చర్యలు తప్పవన్నారు. స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వైద్యాధికారులు మాట్లాడుతూ గుండె తర్వాత శరీర అవయవాల్లో గర్భ సంచికి అత్యంత ప్రాధానం ఉందన్నారు. ఇద్దరు పిల్లల తర్వాత దాని ప్రాధాన్యత లేదని తొలగించడం వలల హార్మోన్ల ప్రభావంతో ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశాలున్నట్లు వివరించారు. శాస్త్రీయమైన ఆధారాలు లేకుండా గర్భ సంచిని తొలగించరాదని, ఈ విషయంలో వైద్య పాఠ్యపుస్తకాలలో చెప్పిన విధానాలు పాటించి మాత్రమే వైద్యం చేయాలని, అశాస్త్రీయంగా అవయవాలు తొలగించడం సరికాదన్నారు. ఇందుకు ప్రజలు కూడా అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, ఏరియా దవాఖాన జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కోట్యానాయక్, జిల్లా మాస్ మీడియా అధికారి వి.అంజయ్య, లైఫ్ హెల్త్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్వచ్ఛంధ సంస్థ చీఫ్ సూర్యప్రకాశ్, డాక్టర్ కామేశ్వరీ, డాక్టర్ వసుంధర, ఐఎంఏ భువనగిరి డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ముడుంబై గిరిధర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.వంశీకృష్ణ, కోశాధికారి డాక్టర్ తాడూరి కృష్ణచైతన్య, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ పరిపూర్ణాచారి, ఐఎంఏ అడ్వైజర్ డాక్టర్ వల్లాల అమరేందర్, తదితరులు అవగాహన కలిగించారు.



గర్భ సంచిని కాపాడుకునే విధానాలను వివరిస్తున్న డాక్టర్ కామేశ్వరీ



అక్కంపల్లిలో శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

వలిగొండ: మండలంలోని నాతాల్లగూడెం, అక్కంపల్లి గ్రామాల్లో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరంలో భాగంగా గురువారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు సంగీత, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్ అసోసియేషన్ పట్టణ కార్యవర్గం ఎన్నిక

భువనగిరి టౌన్ : పట్టణంలోని రహదారి బంగ్లాలో గురువారం జరిగిన ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్ అసోసియేషన్ సమావేశంలో పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారుడిగా దాత్రక్ చిత్తరంజన్, గౌరవాధ్యక్షులుగా తాడెం యాదగిరి, కారుపోతుల కొండయ్య, ఎంగి సత్యం, అధ్యక్షుడిగా ఇట్టబోయిన శివశంకర్, ఉపాధ్యక్షులుగా ఈసం లక్ష్మీనారాయణ, డాకూరి దేవేందర్, ప్రధానకార్యదర్శి కొండమడుగు బాలరాజు, సహాయకార్యదర్శులుగా నరాల రమేశ్, ఎం.డి.అజామ్, కోశాధికారిగా మర్యాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చింతకింది శంకర్, లకావత్ దేశ్యానాయక్, కార్యవర్గ సభ్యులుగా దాత్రక్ విజయేందర్, చుక్కల బాలరాజు, బిచ్చాల నందు, దాసరి సత్యనారాయణ, నీలం దామోదర్ ఎన్నికయ్యారు.

ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- వలిగొండలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల పంపిణీ మేళా
- లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ: ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎస్సీ కార్పొరేషన్ నిధులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 62 మందికి రూ.1.5 కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగాలన్నారు. జిల్లాలోనే మొదటగా వలిగొండ మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల మేళా నిర్వహించినట్లు తెలిపారు. బ్యాంకు అధికారులు లబ్ధిదారులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా రుణాలు ఇవ్వాలన్నారు. విదేశి విద్య కోసం పేద విద్యార్థులకు ప్రభుత్వం రూ.20 లక్షల రుణంగా అందిస్తుందని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దళితులకు 3 ఎకరాల భూ పంపిణీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అయితే భూములకు ధరలు పెరుగడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఈ విషయాన్ని కలెక్టర్ ద్వారా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఏయే గ్రామాల్లో లబ్ధిదారులకు రుణాలు ఇస్తున్నామో తెలియడం కోసమే ఈ మేళా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఎంపీడీవో విజయ్‌నాయక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామంలోఎస్సీ లబ్ధిదారులకు ఏర్పాటు చేసిన యూనిట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కృష్ణమూర్తి, ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పబ్బు ఉపేందర్‌బోస్, వైస్ ఎంపీపీ కుంభం వెంకట్‌పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాల్‌గౌడ్, మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరి శ్రీధర్‌రెడ్డి, ఆత్మచైర్మన్ గంగదారి రాములు, సింగిల్ విండో చైర్మన్లు సురకంటి వెంకట్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు గూడూరి శివశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బద్దం భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు కాసుల కృష్ణ, కొంతం శ్రీనివాస్‌గౌడ్, మాధలావణ్యాశంకర్‌గౌడ్, పైళ్ల సంధ్యారాణి, మల్లం శ్రీనివాస్‌గౌడ్, సాయిని యాదగిరి, మోతె జయమ్మబుచ్చయ్య, శామ సరస్వతి, ఆకుల మంజులవెంకన్న, సిర్పంగి నిర్మల, జక్కుల శంకరయ్య, నాగెల్లి నర్సింహాస్వామి, పడమటి మమత, ఈవోపీఆర్డీ పద్మావతి, పీఆర్ఏఈ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీలు ఐటిపాముల జ్యోతీ సత్యనారాయణ, కాడిగల్ల సునీతాపరుశరాములు, నూతి రమేశ్, వంగాల అశోక్, పైళ్ల ప్రసన్న, వివిధ పార్టీల నాయకులు , పబ్బు స్వామి, ఐటిపాముల ప్రభాకర్, డేగల పాండరి, బొల్లు కృష్ణ, ఎల్లంకి నాగరాజు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం

మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య భవన్‌లో స్వామి శ్రీ రామానందతీర్థ గ్రామీణ డీఆర్‌డీఏ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగాలన్నారు. ఈ శిక్షణ 3 నెలల పాటు ఉటుందని, శిక్షణ పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీరాములు నాగరాజు, జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ పబ్బు ఉపేందర్‌బోస్, వైస్ ఎంపీపీ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మారగోని జంగాల్‌గౌడ్, ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతీసత్యనారాయణ, ఎంపీడీవో విజయ్‌నాయక్, వెలుగు ఏపీఎం జాని, మహిళా సమైక్య నాయకురాళ్లు శోభ, జయమ్మ, పరమేశ్వరి, జీవనజ్యోతి, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్సీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



మిషన్ కుడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నేడే మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్

భువనగిరి టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 200 నుంచి 300 మంది వరకు బిల్డర్లు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. అదే విధంగా సీనియర్ మిస్టర్ ఇండియా సెలెక్షన్ సైతం నిర్వహించనున్నారు. పైళ్ల ఫౌండేషన్, ఎన్.ఆర్.ఫిట్‌నెస్ జిమ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రారంభించేందుకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, సినీ నటుడు సుమన్ హాజరుకానున్నారు.

ఏర్పాట్ల పరిశీలన..

మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చే బిల్డర్లకు, ఆహూతులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి నక్కల చిరంజీవియాదవ్, నాయకులు సుర్వి శ్రీనివాస్, కంచనపల్లి నర్సింగరావు, ఎన్.ఆర్.ఫిట్‌నెస్ నిర్వాహకుడు హీరేకార్ రమేశ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేంద్‌రెడ్డి చిత్రపటాలకు జలాభిషేకం



రాజాపేట : ప్రభుత్వవిప్ చిత్రపటానికి జలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : మండల కేంద్రంలోని వ్యవసాయ బావివద్ద సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చిత్రపటాలకు టీఆర్ఎస్ నాయకులు గురువారం జలాభిషేకం చేశారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల ఆధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, అధికార ప్రతినిధి సందిల భాస్కర్ గౌడ్ మాటాడారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోరుకొప్పుల వెంకటేశ్‌గౌడ్, డైరెక్టర్లు చింతలపూరి వెంకట్‌రాంరెడ్డి, లక్ష్మణ్‌నాయక్, రాములునాయక్, ఆత్మకమిటీ చైర్మన్లు వెంకటేశ్వర్‌రెడ్డి, బిల్ల శ్రీనివాస్, సర్పంచ్‌లు గోపాల్‌గౌడ్, గుంటి కృష్ణ, ఎంపీటీసీ కృష్ణ, నాయకులు శ్రీనివాస్, నాగరాజు, భిక్షపతి, సిద్ధులు, కనకయ్య, సత్యం పాల్గొన్నారు.